శ్రీరస్తు.

నీలాసుందరీపరిణయము.

(కూచిమంచి. తిమ్మకవిప్రణీతము).

చెన్నపురి:

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచేఁ

ప్రకటితము.

1918.

PRINTED BY
V. RAMASWAMY SASTRULU & SONS,
AT THE AUDI SARASWATY NILAYA PRESS,
69, MALAYAPERUMALL STREET, MADRAS.—1918.

శ్రీ ర స్తు.

నీలాసుందరీపరిణయము.

పీఠిక.

ఇష్టదేవతాదిప్రార్థనము.

శ్రీలనుఁ దానకం బగుచుఁ ♦ జెన్నలరారెడు వెండికొండపై
మేలికడానిడాల్ హొయలు ♦ మీఱెడు జాబిలిఱాలమేడలో
వేలుపుఱేఁడు నల్వయును ♦ వెన్నుఁడు గొల్వఁగ మంచుఁగొండరా
చూలిని గూడి వేడుకలఁ ♦ జొక్కెడు తేనెలతాల్పుఁ గొల్చెదన్. 1

సీ. అలరుపెంగడిమితోఁ♦టల నాడుపూఁబోఁడి, పూపవెన్నెలఁ జేనిఁ ♦ బూనుచాన
కోరి యేనుఁగుమోముఁ ♦ గొడుకుఁ గాంచినతల్లి, చిలువతాలుపువేల్పు ♦ వలపుటింతి
తెలిబొబ్బమెకపుమే♦త్తేజినెక్కెడిచంట, చెడుగురక్కసిమూఁకఁ ♦ జిదుముదిట్ట
తొలుపల్కుగిల్కుటం♦దెలు గలయెలనాఁగ, యెల్లమేట్టెంకి యై ♦ యొసఁగుచాన
తే. యొనరఁ దెఱగంటితెఱవల♦యుడిగములను, నదరి యుశివోనిబలుసిరు♦లిడెడునట్టి
గట్టుదొరపట్టియొనలేని♦కనికరమునఁ, బొదలుచును మమ్ము ననయంబుఁ ♦ బ్రోచుఁగాత.

సీ. కొఱమాలి విసమిడ్డ♦కఱకురక్కసిఁ జెండి, పఱపుమీఱెడుబండి♦విఱుగఁ ద్రొక్కి
వెఱఁ గొప్ప ప్రేతల♦మొఱఁగి వెన్నలు మెక్కి, తఱచు నూచి మద్దులఁ♦పెఱికివైచి
యఱచేతఁ గొండఁ జా♦పఱు వొగడఁగఁ బూని, నెరిగిబ్బతోలువేల్పు♦ముఱియడంచి
చిఱుతపాయపుగొల్ల ♦ తెఱవల వలపించి, మఱవక పసులఁ బ♦ల్మఱును గాచి
తే. వెఱ పెఱుంగకమదువున♦నుఱికికడిమి, మెఱయఁ జక్కెరవిసదారి ♦ బిఱుసుఁదఱిమి
మఱియుఁ బేరగుతులువల♦నుఱుము సేసి, వఱలుకఱివేల్పు నెదనెంతు♦గుఱిదలిర్ప.

ఉ. కమ్మనితెమ్మదెమ్మెరలు ♦ క్రమ్మఁగ నిమ్మగుతమ్మిమేడలోఁ
దుమ్మెదకొమ్మ లెమ్మెలను ♦ దూకొని నీటుగఁ బాటఁ బాడఁగాఁ
గొమ్మలు పూవుఁదేనియలఁ గూరిమి నామెత లిచ్చి నిచ్చలున్

నెమ్మది నుండుపాల్కడలి♦నెయ్యపుఁగూతురు మమ్ముఁ బ్రోచుతన్. 4

క. తద్దయుఁ బొగడెద వేలుపుఁ, బెద్ద యనఞ్ జగము లెల్లఁ ♦ బెంచుచుఁ బల్కఞ్
ముద్దియతో నెఱతామర, గద్దియఁ గొలు వుండునల్మొ♦గంబులప్రోడన్. 5

చ. బలుతెలిపుల్గువాహనము ♦ బంగరువీణెయు మిన్కుటంబెలుం
జిలుకతుటారిబోటియును ♦ జిందపుపన్నియమేనుఁ బొత్తముం
జెలువపుఁజెల్లదమ్మివిరి♦సింగపుగద్దెయుఁ గల్గి యొప్పు న
ప్పలుకులచాన జా నలరు♦పల్కు లొసంగెడుఁ గాత నిచ్చలున్. 6

ఉ. మ్రొక్కు లొనర్తుఁ గేలుఁగవ ♦ మోడిచి చొక్కపుఁగొప్పుజక్కిపై
నెక్కెడుబల్వజీరునకు ♦ నిమ్ముగ నమ్మినవారిమేల్పనుల్
చక్కఁగఁ జేయుదేవరకుఁ ♦ జక్కెర కొబ్బెరపండు లుండ్రముల్
మెక్కెడుపాఁపజందెముల♦మేటికి బత్తిని మాటిమాటికిన్. 7

ఆ. పుట్టఁ బుట్టినట్టి♦దిట్టము దీనిని, బొడమునట్టిపున్నె♦ములగనియును
మొదలుగాఁగఁ గబ్బ♦ములు వేల్పుబాసను, గూర్చినట్టివారిఁ ♦ గోరి తలఁతు. 8

ఉ. మున్ను దెనుంగుఁగబ్బములు ♦ ముజ్జగముల్ వొగడంగఁ గూర్చి పే
రెన్నికఁ గన్నబల్లిదుల ♦ నిమ్ముగ డెందపుఁదమ్మిలోపలం
బన్నుగ నిల్పి నిచ్చలును ♦ బాయక కూరిమితోఁ దలంచెదన్
నన్నయభట్టుఁ దిక్కనను ♦ నాచనసోముని నెఱ్ఱప్రెగ్గడన్. 9

క. ఎదఁ గుదురగు బత్తిని గొ, ల్చెదఁ బలుపుట్టువులఁ గూరి♦చినదోసంబుల్
చిదుమంగా వేడుకపె, ల్లిద మొదవెడు దెందులూరి♦లింగయగురునిన్. 10

ఆ. అనుచు నెల్లవేల్పు♦లను గొల్చి మును కబ్బ, ములను గన్నగాళ♦కులను దలఁచి
గురుని బత్తి నెంచి ♦ కోరి యచ్చతెనుంగుఁ, గబ్బమే నొనర్పఁ♦గడఁగుతఱిని. 11

కవిస్వప్నవృత్తాంతము.

సీ. ఏవేల్పు గుదెతాల్పు♦తీవంచమోముల, తులువల బలుక్రొవ్వు ♦ దొలఁగ మాపె
నేసామి సామేన ♦ నేప్రొద్దు పలిగట్టు, దొరపట్టి నర్మిలి♦తోడఁ బూనె
నేఱేఁడు పనిమాఱ ♦ నీరేడుజగములఁ, బ్రోడయై యనయంబుఁ ♦ బ్రోవ నోపె
నేరాయఁ డెనలేని♦గారాపుటాడెంపు, జడదారులకు ముత్తి♦వడి నొసంగె

తే. మున్ను గేస్తుఁడు నగ్గియు♦మిన్ను నీరుఁ, బొద్దునెలగాడ్పు లెవ్వాని ♦ రూపులయ్యె
నట్టితెలిగట్టుమన్కిప ♦ ట్టైనదిట్ట, యొరపు రాణింపఁ గలలోన ♦ నొక్కనాఁడు.

సీ. పసిడిదిండిమెకపుర♦క్కసితోలు మొలఁ జుట్టి, కేల ముమ్మొనవాలు ♦ గీలుకొలిపి
చిన్నివెన్నెలఱేని ♦ సికపువ్వుగాఁ బూని, పెనుచంక నొకజింక♦పిల్ల నిఱికి
జడలలోఁ దెలినీటి♦చదలేటిజాల్వాఁటి, జానొంద వెలిబూది ♦ మేన నలఁది

తోరంపుఁజిల్వారా ♦ తొడవు లిమ్ముగఁ దాల్చి, యొనఁబునక్కసరములు ♦ పదురుపఱచి
తే. మోముఁదమ్మిని జిఱునవ్వు♦మొలక లెత్త, గుబ్బలులఱేనిగారాపుఁ♦గూఁతుతోడ
నుక్కు మిగిలినబలుఁగిబ్బ♦జక్కి నెక్కి, కొమరుదళుకొత్త మ్రోలఁ గ♦న్గొనఁగనయ్యె. 13

క. అటువలెఁ గనఁబడి యెద మి, క్కుటమగునక్కటిక మొదవ ♦ గుబ్బలిదొరయి
ల్లటపల్లుఁడు ననుఁ గన్గొని, దిటముగ నప్పు డిట్టు లనుచుఁ ♦ దెలియం బలికెన్. 14

సీ. నీతండ్రి గంగన ♦ నిచ్చనిచ్చలు మమ్ముఁ, బూజించె నపరంజి♦పూలచేత
నీతల్లి లచ్చమ ♦ నే సంతసిలఁగ నోఁ, ములు నోఁచెఁ బుడమివే♦ల్పులకు నెల్ల
నీపినతండ్రు లె♦న్నికలు గాంచిరి జగ్గ, నయు సింగనయు నర్స♦నయును మిగిలి
నీతమ్ము లెలమి నొం♦దించిరి మమ్ము సిం, గనయు సూరనయు జ♦గ్గనయుఁ జెలఁగి
తే. నీయనుఁగురాణి బుచ్చమ♦నెలఁత లెల్ల, మేలనఁ దనర్చె గట్టురా♦చూలిఁ గొలిచి
మానికంబవుగద కూచి♦మంచికొలము, నం దరయఁ దిమ్మకవిరాయ ♦ యలర నీవు. 15

మ. మును కబ్బంబుల నెల్లఁ జెప్పి యెలమిం ♦ బొల్పొందుచు న్నాకు న
ప్పనముల్ చేసినప్రోడ వీ విపుడు గూ♦ర్పం బూనునీయచ్చపుం
దెనుఁగుంగబ్బము నిమ్ము నిచ్చలపుబ♦త్తిన్మత్తిపయిన్ బుత్తియున్
నెన రొప్ప న్నమకూర్చు· చెప్పెదను నే ♦ నీయొద్దనే యుండెదన్. 16

క. అని నుడువుచు నద్దేవర, కను మొఱఁగిన నపుడు మేలు♦కాంచి యెదను బా
యని వేడ్క లొదవ నతనికిఁ, బని యొనరఁగ మ్రొక్కు లొసఁగి ♦ బత్తి దలిర్పన్. 17

షష్ఠ్యంతములు.

క. లిబ్బులదొరచెలికానికి, గుబ్బలియొకిమీనియనుఁగుఁ♦గూఁతుమగనికిన్
బెబ్బులిరేఁద్రిమ్మరితో, ల్పబ్బినతమిఁ గప్పుకొన్న♦బలువేల్పునకున్. 18

క. చుఱుకు గలయొక్కకోలను, గుఱిగాఁ దిగప్రోల్లు నేలఁ ♦ గూలిచి కడిమిన్
మెఱయుచు జేజేగములకుఁ, దఱుఁగనిమే లిడినగిబ్బ♦తత్తడిదొరకున్. 19

క. తలఁచునిరాబారులచి, క్కులు దొలఁగఁగఁ జేసి మనుచు ♦ గొనములగనికిం
దులువతొలువేల్పుఁగూటువ, బలితపుఁబెన్మొగులుఁజాలుఁ ♦ బయ్యరకుఁ దగన్. 20

క. నెలఱాలఁ బోలునిద్దపుఁ, దెలిడాల్గలమేనిమేటి♦దేవర కెపుడుం
గొలిచినబంటులకోర్కులు, పొలు పొదవఁగఁ బిదుకు వేలు♦పున్మొదవునకున్. 21

క. పితరదొర కేటత్రాటన్, జతనంబునఁ దివియు మిగుల ♦ జడుపున నెదలో
వెత నుడుచుతపసిబిడ్డని, బ్రతికించి యసంబు గన్న ♦ బల్లిదున కొగిన్. 22

తే. అప్పనంబుగ నెలమితో ♦ నచ్చ తెనుఁగు, బాసచే నిప్పు డేనొన♦ర్పఁగఁ దొడఁగిన
నీల యనుపేరఁ దేజున ♦ నివ్వటిల్లు, నింతిపెండిలికత తెఱఁ ♦ గెట్టు లనిన. 23

ధర్ముఁ డనుజేని వర్ణనము.

క. అవ్వీడేలు న్మై లని, దవ్వులదొర లెన్న మిగుల ♦ ధర్ముఁడు దనతోఁ
జివ్వకు నెదురై నిలిచిన, మువ్వురు వేలుపుల నైన ♦ మొనసి కలంచున్.

సీ. పెడవింటిబలుదంటఁ ♦ బొడసూపఁగా నీక, తోలుదాలుపు నొక్క ♦ మూల కని
తోలుమొగల్లుటుముల ♦ దూదియు ట్లవియించి, కలువలచెలికాని ♦ వెలి యొనర్చి
గాలిమేఁతరి తేనిఁ ♦ గాలూనఁ గా నీక, కడలి నెల్లప్పుడు ♦ నడలఁ జేసి
వెడఁదమోము మెకంబు ♦ నడవుల డాఁగించి, గట్టులయెకిమీనిఁ ♦ గడసుఁ ద్రోచి

తే. చక్కఁదనమున వాసిని ♦ జాగమునను, జిగిని మాటలలోఁతున ♦ మగతనమున
నిచ్చలంబునఁ గడలఁదా ♦ నెచ్చు గాంచి, పొగడికలఁ జెందు నెపుడున ♦ ప్పుడమి ఱేఁడు

సీ. ఎనలేనిమగఁటిమి ♦ నెసఁగువాఁ డగుటకుఁ, బొం చుండి క్రోఁతిని ♦ ద్రుంచఁ డేని
కోర్కె లెల్లను సమ ♦ కూర్చువాఁ డగుటకూ, రక చుప్పనాక ము ♦ రల్పఁ డేని
కనికరంబుల కెల్ల ♦ నునికిప ట్టగుటకుఁ, బోలదిండ్లఁ బొలియింపఁ ♦ దలఁపఁ డే
యొడివోనికలుముల ♦ నడరు చుండుటకుఁ గా, నడవుల దుంపలు ♦ గుడువఁ డేని

తే. బంతితేరులపంటవ ♦ లంతి తేని, కొడుకు దొర యగు నతనికిఁ ♦ గడిమి నీగిఁ
గనికరంబున సిరి నంచుఁ ♦ గడఁగి పెద్ద, లెన్న నారాచజాబిలి ♦ చెన్ను మీఱు.

క. పిటికితనంబును జలమును, గొఱకొఱ యీలేనిగొనము ♦ గుటి దప్పటయుం
దుఱుతును బిగియును గల్లయుఁ, నెఱుఁగఁ డతం డించు కయిన ♦ నెల్లెడలందున్.

సీ. జగడంపుటోరంపు ♦ జడదారికడ కేఁగి, చదలేటి తెలినీట ♦ జలక మాడి
తెఱగంటిదొరయింటి ♦ తెలిమ్రాఁకు లెగఁ బ్రాఁకి, వలనొప్పఁ దెలిదీవి ♦ కెలన మెల
పలుచందములఁ జింద ♦ ములఁ గ్రిందుపడఁ జేసి, నెలతాల్పుబలువేల్ప ♦ చెలువు న
చలమాని యలయేనుఁ ♦ గులనూడు దిగనాడి, మగఱాలజిగి నెలఁ ♦ దగుచుఁ దెగడి

తే. ముత్తియంబుల సురువుల ♦ మొల్లవిరుల, మంచుసోనలఁ జుక్కల ♦ నంచగముల
నెంచి కొంచకతనయసం ♦ బెల్లకడల, వెలుఁగ వెలుఁగొందు నారాచ ♦ వేల్పుఱేఁడ.

క. వెంగలియుఁ బిటికివాఁడును, దొంగయుఁ గొండీఁడుఁ బేద ♦ తులువయు నని కి
లొంగినవాఁడును లేఁ డర, యంగా మందునకు నైన ♦ నద్దొరపుడమిన్. 4

కుంభకుఁ డనుగొల్లదొరకత.

క. ఆ రామానిక మెప్పుడు, గారవమునఁ బెనుప నందుఁ ♦ గదలనిసిరులం
గేరుచుఁ గుంభకుఁ డనియెడి, పేరిటిగొల్లదొర యొకఁడు ♦ పేర్మిఁ జెలంగున్. 4

తే. వేలుపుల కోడు దన కొక ♦ వెల్లమొదవె, కల దనుచు నిక్క నింతియు ♦ కాని యిట్లు
కలవె పలువన్నియలగిడ్డి ♦ కదుపు? లంచు, నెంచుచుండు నతం డెందుఁ ♦ గొంచులేక.

సీ. అడిగినఁ గొదుకక ♦ పుడమివేల్పులకు ని, చ్చలుఁ బాడిమొదవులఁ ♦ జాల నొసఁగుఁ
బేదగేస్తులఁ జేరఁ ♦ బిల్చి కోరినయన్ని, దుక్కిటెద్దులఁ బల్మి ♦ తోడ నిచ్చు
ముదుసళ్లఁ గడఁకమై ♦ వెదకి తా రావించి, నెమ్మిఁ గన్గొని యోగి ♦ రమ్ము వెట్టు
నెడపక గీమున ♦ కేతెంచువిందుల, కెలమి వల్వలును సొ ♦ మ్ములు నొసంగుఁ

తే. జెలిమికాండ్రను బెద్దలఁ ♦ గొలమువారిఁ, గూరిమి దలిర్ప సారెకు ♦ గారవించు
నొర యుఱ దగుఁ బుడమిపై ♦ నరసి చూడ, గొల్లయెకిమీని నాఁడెంపు ♦ గొనము లెల్ల.

తే. చుక్కలను వానచినుకుల ♦ నిక్కువముగ, లెక్కయిడవచ్చుఁ గాని పెం ♦ పెక్కియెపుడుఁ
బుడమి యీనినతెఱఁగున ♦ నడరునతని, తొడుకులం దెల్లమిగ లెక్క ♦ యిడఁగరాదు.

క. అమ్మేటిగేస్తునకుఁ గడు, నెమ్మి యొనర్చుచును నిచ్చ ♦ నిచ్చలు బలుపు
న్నమ్ముల ధర్మద యనియెడు, కొమ్మ దనరు నెల్లమేలి ♦ గొనముల ప్రోవై. 51

సీ. అనయమ్ముఁ బెఱయిమ్ము ♦ లను ద్రిమ్మరుచు నుండు, చలివెలుంగుననుంగుఁ ♦ జెలియ లెనయె?
పెనుఱాఁగయై వ్రేఁగు ♦ చును మోసలకు నేఁగు, నలు మొగంబులవేల్పు ♦ చెలువ దొరయె?
జగ మడ్డఁ దగుదొడ్డ ♦ సత్తియై బెదరించు, గట్టులయెకిమీని ♦ పట్టి జతయె?
పలు కోఁడులను నూదు ♦ బలియించి పొలియించి, లలిఁ గెరుపంటవ ♦ లంతి సరియె

తే. యివ్వెలందుక? కని తన ♦ యీడుచేడె, లందఱును డెందములనుబ్బి ♦ యాసుకొనఁగఁ
జెలఁగి నాఁడెపుఁ బుడమిజే ♦ జేలగములఁ, బ్రోదిసేయుచు నెపుడున ♦ పొల్పలఁతియలరు.

క. ఉడివోనిసిరుల నిటువలెఁ, దడవెడునయ్యాల్మగల్ ♦ దనియింతురు సొం
పడర సిరిదామఁ డనునొక, కొడుకును మఱి నీల యనెడు ♦ కూఁతు రొకర్తున్. 53

నీ లా వ ర్ణ న ము.

క. అచ్చిన్నికన్నె సోయగ, మచ్చెలువుం జెల్వచెల్వ ♦ లందును మఱి య
య్యచ్చరచేడియలందును, నిచ్చలుఁ బరికింపఁ గలుగ ♦ నేర దొకప్డున్. 54

క. చన్నులు జక్కవగిబ్బలు, కన్నులు చెన్నలరునల్ల ♦ కలువలు పిఱుఁదుల్
దిన్నెలు వన్నెలగని య, య్యన్నులతలమానికంబు ♦ నలవియె పొగడన్. 55

సీ. నొన బారునూగారు ♦ కొదమతుమ్మెదబారు, బటుగుబ్బపాలిండ్లు ♦ పసిఁడిగిండ్లు
నసుఁగావిజిగిమోవి ♦ నన తేనియలబావి, దొరమించుమైరంగు ♦ తొల్మెఱుంగు
నాఁడెంపుజడపెంపు ♦ నాఁచుతీవలగుంపు, కలికికన్గవ డాలు ♦ గండుమీలు
పొగడొందుమొగమెందుఁ ♦ దొగలగాదిలివిందు, జిగిలేఁగవునుఁదీవ ♦ మొగులు ద్రోవ

తే. తఱులు తరఁగలు చేతులు ♦ తమ్మివిరులు, తొడ లనంటులు పిక్కలు ♦ దొనలు తళుకుఁ
జెక్కుటద్దంబు లడుగులు ♦ చెంగలువలు, బొమలు సింగిణు లమ్మించుఁ ♦ బోఁడికరయ.

ఉ. చిందమునందముం దఱుముఁ ♦ జేడియకుత్తుక క్రొత్తకప్రపుం
గందముచందముం దెగడుఁ ♦ గన్నియ నిమ్మెయితావిపిండు లేఁ
జెందొవవిందువన్నియ ని♦సీ యనుఁ బైదలిసెన్నొసల్ బళీ!
కుందన మెందునుక్ దొరయె ♦ కొమ్మనిగారవుమేనిచాయకున్? 57

క. నెలఁతుక చిఱునగవులు వె,న్నెలలం గన నవ్వు లేమ ♦ నిద్దపుఁగులుకుం
బలుకులు చిలుకల నులుకఁగఁ, బలుకుం బలుకుదురు వ్రోలు ♦ బలునగఱాలన్. 58

తే. అట్లు తేజవ్వనమ్ము సో♦యగముఁ గల్గి, చెన్నుమీఱుచు నున్నయ♦య్యన్నుమిన్నఁ
గాంచి తలిదండ్రు లెంతయు♦గారవమున, నల్లమునకుబ్బుచున్నచో ♦ నొక్కనాఁడు.

కుంభకునిపాలి కొకబ్రాహ్మణుఁడు వచ్చుట.

సీ. తిగరేక లేర్పడ ♦ దిద్దినవొసలిను, న్వెలిబూదిబొట్టురం♦గులు నెలంగ
సరవిఁ జిప్పఱకంటి♦దొరకంటిపేరింటి, పేరులు పేరెదఁ ♦ బెంపు మీఱ
మోలఁ బింజె వట్టి చెం♦గులు మాటి కట్టిన, వలిపనీర్కావిదో♦వతి నెలంగఁ
బైఁ గప్పుకొన్నహొం♦బట్టుదుప్పటి మెఱుం,గులు నల్గడలఁ గ్రమ్ముఁ♦గొని వెలుంగఁ
తే. బొత్తములు మేల్గుళాయిపల్ ♦ ముత్తియంపుఁ, బోగు లనుజాలజన్నిదం♦బులును గొడుగు
గిండి చెంబును గల్గి ముంగిటికి వచ్చి, నిలిచె వడి నొక్కనాఁ డింపు♦ నేలవేల్పు. 60

చ. నిలిచినఁ జూచి గొల్లదొర ♦ నిండినబత్తిని గేలు మోడ్చి య
బ్బలియుఁ డొసంగుదీవనలఁ ♦ బల్మఱుఁ గైకొని గొప్పతమ్మికెం
పులు గదియించినట్టిజిగి♦పుత్తడిముక్కలిపీఁటమీఁద ని
చ్చలముగ నుంచి పూజ లిడి ♦ చయ్యన నాతనితోడ నిట్లనున్. 61

తే. పుడమిదయ్యామ! యెందుండి♦వెడలి వచ్చి, తిటకు రాఁగర్జమేమి మా♦కెఱుఁగఁ జేయుం
మచ్చుమిముబోఁటిపెద్దలు ♦ వచ్చుటెల్లఁ, దోడుతోడనె మేలుచే♦కూడఁ గాదె?

తే. అనుడు నగ్గొల్లఱేనిఁ గ♦న్గొని కరంబు, సంతసంబున నలరి య♦జ్జన్నిగట్టుఁ
గొలముతలమానికము తన♦వలఁతితనము, గనఁబడఁగ నిట్టులని చెప్పఁ♦ గాఁదొడంగె.

బ్రాహ్మణుఁడు కృష్ణునిలీలలం దెల్పుట.

క. విను నీకు బావ యగునం,దునిచెంగటనుండి యెమ్మె♦తో నీకడకుం
జను దెంచితి నబ్బల్లిదుఁ, డనుపఁగ మీసేమ మెల్ల ♦ నారయుకొఱకున్. 64

క. కడు నిడుమలఁ బడి వారి, ప్పుడు మునుపటి నెలవు వదలి ♦ పోఁకు మిగులంగం
దొడుకులకు బృంద యనియెడు, నడవికిఁ గాఁపురము వచ్చి ♦ రలజడి మీఱన్. 65

క. మిగులఁ గడగండ్లఁ బడియుం, దెగకయ వారెల్ల నిపుడు ♦ నీమేనల్లుం
డగుకత వేలుపుకతమున, నొగి నుసుఱుతోడ నిల్చి ♦ యున్నారనుమీ. 66

తే. అతఁడు గావించుకర్జంబు♦లరయ నొక్క, మోము గలిగినమానిసి♦యేమితెల్పు

మీఱఁగా నాలుగై దాఱు ♦ నూఱుపదులు, నోళ్లు గలవారికిని బూని ♦ నుడువరాదు.

క. విను సిరిమంతుఁడు కడు వ్రేఁ, గున నడరెడుపుడమిపడఁతి♦కొఱకును జేజేల్
మును వేఁడుకొనిన మానిసి, తలము గనినవెన్నుఁ డతఁ డే♦దం బరికింపన్. 68

క. ఆచంద మెల్ల దిటముగ, నీచెవులకుఁ దనివి దీఱ ♦ నే నెఱిఁగింతున్
రాచపను లిపుడె తలఁపం, జూచుకొనక యాలకింపు ♦ స్రుక్కని తెలివిన్. 69

సీ. మును సోఁకుమూఁకల ♦ మోవ నోపక నేల, చేడియ దలఁకి జే♦జేలఁ గూడి
చదువులవేలుపు♦మొదలు వెన్నునిచెంత, కరిగి చాఁగిలి మ్రొక్కి ♦ సరగ లేచి
యాయన కత్తెఱం ♦ గంతయు నెఱిఁగించి, జియ్య యిప్పని జాగు ♦ సేయఁ బోక
కావింపవే యని ♦ కడు వేఁడుకొనిన న, ప్వేల్పుల కవ్వేల్పు ♦ వెరవు దీఱ

తే. నిప్పని యొనర్తుఁ బొందుమీ♦రింద్ల కనుచు, ననిచి ననిచినకూర్మి తో♦నవుడు తొగల
యనుఁగుకొలమున వసుదేవుఁ♦డనెడుదొరకుఁ, గొమరుఁడై పుట్టె నంతయుఁ♦గొమరు

ఆ. పుట్టి కంసుఁ డనెడు♦నట్టిరాకాసుల, ఱేనివలన నూడు ♦ తోఁచె పూని [మిగుల.
నందునింటఁ జేరె ♦ నందునియిల్లుటా, లగుయశోద పాపఁ ♦ డనుచుఁ బెనుప. 71

తే. అత్తెఱంగునఁ బెనుచు చు♦న్నంత నొక్క, యెడను బూతన యనుపేర♦నడరు పెరను
నల్లఁ ద్రావుచుఁ బడఁతి మ♦త్తిల్లి చేరి, విసపుఁ బాలిడఁ గని దాని♦యుసుఱుఁ గొనియె.

ఆ. దండఁ గొండపోల్కి ♦ నుండుచో నొండెడ, దండితనము మీఱ♦నండగొనక
పిండిపిండిగాఁగ ♦ రెండుకాళులఁ దాచి, దండిబండిపాలను♦దిండిఁ జెండె. 73

క. దొరఁకొని తనుఁ బొదివి కడున్, సరగను జదలికిని నొగిని ♦ జనుబేరజపుం
గరువలిబలుతొలు జేజే, నరుదుగ గుదెతాల్పువీటి ♦ కనిచెం గడిమిన్. 74

సీ. బుడుతకల్వలవిందుఁ ♦ బోలునెన్నొసలిపైఁ, జెలువంపురారేక ♦ చిందులాడ
మెలఁ బట్టుదిండుపైఁ ♦ జెలు వొందుగంటల, బంగారుమొలత్రాడు♦రంగు లీన
నెదఁ గ్రొత్తపులిగోరు ♦ లాదవినపతకంబు, బలుముత్తియపుసరం♦బులును బొదలఁ
జేతుల రతనంపు♦జిలుఁగుటుంగరములు, మురువులు నెనలేని♦మురువు నూప

తే. మెట్టదమ్ములనందియల్ ♦ బిట్టు మొరయ, దిట్టతనమునఁ జెఱరేఁగి♦పట్టపగలె
నెట్టుకొని యెల్ల వేతల♦నట్టులందు, గుట్టు లరయుచు మెలఁగు న♦ప్పట్టి మఱియు. 75

సీ. తలిరుఁబాయపుముద్దుఁ♦జెలువలఁ గనుగీఁటి, వలరాచపనులకు♦వలసి పిలుచు
జల్లలమ్మఁగఁ బోవు♦గొల్లకొమ్మల నడ్డు, కొని సిగ్గు లెడలించి ♦ యొనసి కేరు
మగలతో నిదురించు♦మగువల మఱపించి, మగచెయ్వు లొనరింప ♦ మదిఁ దలంచు
నారాటమునఁ బొంగి♦నీరాటరేవులఁ, గాంచి కన్నెల బల్మిఁ ♦ గవయఁ జూచుఁ

తే. జిన్నపాపలఁ గూడి బ♦ల్మున్నరకల, నన్నిగిముల సన్నక ♦ సన్నఁ దూటి
యున్నమీఁగడ పెరుఁగుపా♦ల్వెన్న జున్ను, లన్నియును గొల్లనాడు వ♦వ్వెన్నలాఁడు.

సీ. పెనుమిన్కుఁగొనవ్రేత♦లను మెలంగెడు ఱేఁడు, చెలఁగి వ్రేతలయిండ్ల♦మెలఁగుచుండుఁ
గోరి నిరాబారు♦లారసి కనలేని, బలియుండు గొల్లలఁ♦బాయకుండుఁ
గడఁగి జన్నపుఁదిండ్లు♦దొడరఁ ద్రిమ్మరుప్రోడ, కుఱ్ఱలగమితోడఁ♦గూడి యాడుఁ
గలిమిపూఁబోఁడితోఁ♦గదిసి కేరెడుమేటి, గొల్లకన్నియలతోఁ♦గూడికేరు
తే. లెక్క లిడరానిరాయంచ♦జక్కిజోదు, గ్రుడ్డుఁబనఁటులు నిండారు♦గొప్పబొజ్జఁ
బూను పెనుదంట వ్రేపల్లె♦లోనఁగల్గు, జున్ను పెరుఁగులు మ్రుచ్చిలి♦జుఱ్ఱుమలఁడు.
వ. అంత. 78

క. బిట్టలిగి వ్రేత లోగిఁ దన, రట్టడిచందములఁ దెల్పి♦రాయిడి వెట్టం
గట్టలుకఁ దల్లి ఱోలం, గట్టిన వడి నేఁగి మద్ది♦కవ పెకలించెన్. 79

ఆ. అట్టియావదులకు♦బిట్టు గాలిసి గొల్ల, లెల్ల బృందలోని♦కిపుడు సేరి
రందు విసపుమ్రాఁకు♦లైయున్న చెడుగురే, ద్రిమ్మరుల నడంచి♦తమ్మికంటి. 80

సీ. బంగారుఁదగటుదు♦ప్పటి బిగ్గ మొలఁ జుట్టి, కేలఁ జొక్కపుఁబిల్లఁ♦గ్రోలు పట్టి
పెంపారుబలు నెమ్మి♦పించె మూదలఁ బూని, చెవిని జేఁకటిమ్రాని♦చివురు దుఱిమి
సొగసుగా నొసలఁ గ♦స్తురిబొట్టు సవరించి, క్రొన్ననసరము ల♦క్కున నమర్చి
గురివెందపూసపే♦రొరయ సందిటఁ గట్టి, సన్నంపుసెలగోల♦చంక నిఱికి
తే. చెలిమికాండ్రనుగూడి ని♦చ్చలము మీఱఁ, గడఁకతో నాలకదుపులఁ♦గాచుకొనుచుఁ
గొమరుదళుకొత్తననయంబు♦జమునపొంత, మెలఁగు నెనలేనిహొయల న♦మ్మేటివేల్పు
తే. మరుని రేఖని జేజేల♦నొరకొమరునిఁ, బూప నెలతాల్పుచెలిపట్టిఁ♦బోలఁ జాలు
వానిచెలువంబు నడువుల♦రేని కైనఁ, బూని దిటముగ వాక్రువ్వఁ♦బోల దెందు.

సీ. తెలిదమ్మిఱేకులఁ♦దెగడుకన్నులవాఁడు, తొగలనెచ్చెలి నేలు♦మొగమువాఁడు
మించునందముమించు♦మెఱుఁగుఁజెక్కులవాఁడు, కొదమతేఁటుల గేరు♦కురులవాఁడు
మెట్టదమ్ములపొల్పు♦మెట్టుమెట్టులవాఁడు, తరఁగచాలు నదల్చు♦తఱులవాఁడు
వలుఁద చిందము నెగ్గు♦పలుకుకుత్తుకవాఁడు, జడలమెకంబుఁ బో♦ల్నడుమువాఁడు
తే. మొల్లమొగ్గల నెనయుప♦ల్మోనలవాఁడు, పొదలుచిగురాకు దొరయు కెం♦పెదవివాఁడు
తొలుమెఱుఁగుల్వేగ తరుము మై♦చెలువువాఁడు, చెన్నుగలవాఁడు వలఱేనిఁ♦గన్నవాఁడు.

కుంభకునికనుసన్నచే నీల బ్రాహ్మణునకు మ్రొక్కుట.

క. అని యిత్తెఱఁగునఁ బాఱుఁడు, వినిపించిన గొల్లఱేఁడు♦వేడ్కలు మదిలో
నన లెత్తఁగఁ దనమ్రోలం, గనుపట్టుననుంగుఁబట్టిఁ♦గనుఁగొల్పుటయున్. 84

సీ. కొదమతుమ్మెదదిమ్ము♦నదలించుముంగురు, ల్నొసలిపై ముసరి తుం♦పెసలు గూయ
జిలుఁగుఁబయ్యెదలోనఁ♦దులకించుకోడెచ, న్నొగడలు డాఁగురు♦మూఁత బాఁడ

గొప్పపిఱుందు ద్రేఁ♦గునఁ దడఁ బడునడల్, గుడుగుడుగుంచ మిం♦పడర నాడ
మురిపంపునగవులు♦ముద్దులేఁ జెక్కులఁ, బొదలుచు వెన్నెల♦ప్రోవు లాడ
తే. గొనములకు నెల్ల నాటప♦ట్టనఁగఁ జాలి, జాళువాబొమ్మపోల్కి న♦న్నెలవేల్ప
జింకతాలుపుచెంగటఁ♦జేరియుసుగుఁ, దమ్ములకు మ్రొక్కు లిడియున్న♦కొమ్మఁ జూచి. 85
క. పలుతెఱఁగులదీవన లిడి, వలనుగ నత్తమ్మిచూలి♦పంగడపుంజా
బిలి యలఘోనిం గని యి, చ్చెలి యెవ్వరిపడుచు తెలియఁ♦జెప్పుము దీనిన్?. 86

{ నీలకుఁ దగిన వరునిగుఱించి బ్రాహ్మణుఁడును గుంభకుఁడును మాటాడుట. }

క. అరచేతివ్రాలు చూచిన, దొర యెందును లేనిదొడ్డ♦దొరఁ జేకొని బల్
పిసుల నిరవందగల దీ, విరిఁ బోఁడి జగంబు లెల్ల♦విరివిగఁ బొగడన్. 87

తే. గొప్పకన్నులు నిడువాలుఁ♦గురులుఁ జెలఁగు, కొనుఁ గెంజాయ నలరు కే♦ల్గవయు నడుగు
లును మొనల్గలపలుచాలు♦పును దనర్చెఁ, గన్నియలమిన్న కివియె మే♦ల్పిన్నె వన్నె. 88
చ. అనుటయు బాఁపఁయ్య కతఁ♦డర్మిలి నిట్లని పల్కె దేవరా!
విను మిది నాదుపట్టి కడు♦వేడుక నెప్పుడు నీల యంచు నీ
గొనముల పోల్కిఁ బిల్తు మిది♦గో నిపు డీననఁ బోఁడి కంద మా
పెనిమిటిఁ గూర్చి సొం పలరఁ♦బెండ్లి యొనర్ప మదిం దలంచెదన్. 89
క. ఈకన్నియకుం దగునొక, రాకొమరుని నరసి నిబ్బ♦రంబుగ నిపుడే
మా కెఱిఁగింపుఁడు తెలియ, న్నీకుం గనరాని దొకటి♦నేలం గలదే? 90
క. నందుఁడు మాకున్ గాదిలి, బందుగుఁ డాతనికి నొజ్జ♦బాఁపఁడ వగుటన్
డెందమునకు నీపలుకులు, పొందుగ బ్రాఁబల్కునుడువు♦పోలిక సుమ్మీ. 91
చ. కొలమును గల్మి తాల్మియును♦గూర్మియుఁ దెంపును జవ్వనంబునుం
జెలువము విద్దెయున్ గొనముఁ♦జేవయుఁ బ్రోడతనంబుఁ దెల్వియుం
గలిగినపిన్నపాపనికిఁ♦గన్నె నిడం దగు నంచుఁ దీర్పరు
ల్పలుకుదు రట్లు గావున వ♦లంతికి నీ కిఁకఁ జెప్ప నేటికిన్?. 92
తే. అనిన నతఁ డాతనికి నిట్టు♦లనుచు బలికె, వినుము నాయుఁడ! నామాట♦వీనులలరఁ
జేర్మి నీకన్నియకుఁ దగు♦పెండ్లికొడుకు, వెన్నతెక్కలికాఁడైన♦వేల్పు సుమ్ము. 93
క. వానికి నెనయగువాఁ డెం, దైన న్మతి కలఁడె పుడమి♦నటు గాకయు నీ
మేనల్లుం డతనికి ని, చ్చానం బెండిలి యొనర్పఁ♦జను నరయంగన్. 94
మ. పెడఁగుం జాడలఁ బోక నాపలుకు నీ♦వీన్దోయి కింపైనఁ దెం
పడర న్వానికి నిమ్ము కన్నియను నె♦య్యం బొప్ప నీచొప్పుగా

నునుపు శ్వేయు నిఁ కేల డెందమునఁ గ◆న్గొమ్మెన్న నీ కిప్పుడా
నుడివాల్దాలుపుకన్న వేఱు కలరే◆చుట్టంబు లేవంకలన్ ? 95

క. కావునఁ గొదుకక కఱిమై, దేవర కీక న్నె నిమ్ము◆తిరమగు మదితో
నావుడు నాతం డట్టుల, కావించెదఁ జుమ్ము వేడ్క◆గడలుకొనంగన్. 96

తే. నేలవేలుప ! నందుని◆ప్రోలి కరిగి, యన్ని తెఱఁగుల నతనికి◆వెన్నునికిని
గన్నెలా గెల్ల నెఱిఁగించి◆కర్జ మీవు, నేర్పు మెఱయంగ వడి సము◆కూర్చవయ్య.

క. నీకుం జెప్పెడిదే మిఁక, నీకర్జపువేఁగుఁ బూని◆యేఁగుము మఱి మీ
రేకద మముబోఁటులకుం, గైకొని మేల్పనులు గూర్పఁ◆గాఁదగువారల్. 98

తే. అనుమఁ బెనుమానికములు దా◆పినవెడంద, పతకమును దావళంబును◆బసిఁడియుంగ
రములుఁ బోఁగులుఁ బట్టుఁబుట్టములు మొదలు, గలుగు తొడవులు గడు మడు◆గర

చ. పనిచినఁ దగ్గయుం బొదలి◆పొఱడు వేడ్కలవెల్లిఁ బెల్లుగా [లొసంగి.
మునుఁగుచు నేలవేల్పుతల◆ముందరిపల్లియ కేఁగె గొల్లఁడుఁ
గొనకొని ముద్దుఁ గన్నియకుఁ◆గోరినయట్టిమగండు గల్గె నం
చును దనయాలుఁ దాను నెదఁ◆జొక్కుచు సోలుచు నుండె నెంతయున్. 100

నీల కృష్ణునియందు వలపుఁగొని తనలోఁ దలపోసికొనుట,

తే. అంత నీలయుఁ దనతండ్రి◆చెంత మిగుల, సంతసంబునఁ బంటవ◆లంతివేల్పు
దొంతరగ నన్న కఱివేల్పు◆వింతలెల్ల, మంతనంబునఁ దలఁచుచు◆న్నంతఁ బొగిలి.

ఉ. ఎన్నఁడు నూతు ముజ్జగము◆తేలెడువేలుపుమోముఁదమ్మి నిం
కెన్నఁడు విందు వీనుఁగవ◆కింపుగ వెన్నునిముద్దుఁబల్కు లా
వన్నెలప్రోకయాదలను◆వావిరిఁ బత్తెలిముత్తియంపుఁబ్రా
లెన్నఁడు నింతు నింతు లపు◆డెంతయు నెమ్మిని సంతసిల్లఁగన్. 102

సీ. వెన్నునిచిఱునవ్వు◆వెన్నెలల్ పర్వక, వలపుఁబెంజీఁకటుల్◆దొలఁగఁగలవె ?
గుడుసుఁగైదువుజోదు◆సుడివాన గురియక, కడువిరాలపుటగ్గి◆యడఁగఁ గలదె !
కఱివేల్పుచూడ్కి జ◆క్కర లుబ్బి పాఱక, బలుగ్రచ్చుఁబైరులు◆పండఁ గలవె ?
మలతాల్పుమెఱుచాయ◆మబ్బులు గ్రమ్మక, యెదకాఁకపెన్నెండ◆వదలఁ గలదె ?
తే. సోఁకుమూఁకలగొంగ మె◆చ్చుగను దాళి, బొట్టు మూసికతోఁ గూర్చి◆పొసఁగ నఱుతఁ
ద్రాడు గట్టక సొగసెల్లఁ◆జఱిమి యొడల, వ్రేలువలరాచబలుబూచి◆వీడఁ గలదె? 103

క. తొలునోములమే లిప్పుడు, వలనుగఁ జేకూడవలదె◆వన్నెలగని యై
యలరెడువలమురితాలుపు, చెలిమి వెసం గలిగి యెల్ల◆చెలులుం బొగడన్. 104

సీ. పులుఁగుడాల్వేల్పుకెం◆దలిరువాతెఱతేనె, యలుగొల్పిల నెన్నఁడు◆గలుగునొక్కొ !
తమ్మిపొక్కిటిమేటి◆బ్బొమ్మునఁ గులుకుగు, బ్బలు చేర్ప నెన్నఁడు◆గలుగునొక్కొ !

చుట్టుఁగైదువుజోదు ♦ మెట్టదమ్ములఁ గేలుఁ, గనవొత్తనెన్నఁడు♦గలుగునొకొ!
చిలువపానుపువాని ♦ తళుకుఁజెక్కులముద్దు, గైకొన నెన్నఁడు ♦ గలుగునొకొ!
తే. వలపు గులుకంగఁ బసిఁడిదు♦వ్వలువతాల్పు, మేనఁగొజ్జఁగపూనీటి♦మెఱుపుటింపుఁ
గప్పురంబు జవాదియుఁ♦గలిపి యిడ్డ, కలప మలఁదఁగ నెన్నఁడు♦గలుగునొకొ. 105
ఉ. వెన్నునిచెంత నప్పుడమి♦వేలుపుమానిక మేమి దెల్పెనో
చెన్నుగ నన్నియుం దెలిసి♦చెల్వుఁడు దా నెటుగాఁ దలంచునో
క్రొన్నెలతాల్పుముద్దియను♦గూర్చి యొనర్చిననోము లిప్పుడే
వన్నెను బండునో నలువ♦వ్రాఁతతెఱం గిఁక నెట్లు లుండునో. 106
క. చెలువమును జవ్వనంబును, జెలిమియు నెఱజాణతనము♦సింగారంబుం
దలఁపున మెలఁగెడుగొనమును, గలుగఁ డెవతేనితోడవు ♦ గద తొయ్యలికిన్.
చ. ఎడపక రేయియుం బగలు♦నెమ్మెల నమ్మలతాల్పుఁ గూడి పూ
వడిదపుజోదునిబ్బరపు♦టాలమునం దమి హెచ్చ నొచ్చె మె
య్యెడలను లేనిబల్వాయలు♦నిమ్ముగఁ గోయనుఁ జాలఁ బోఁడలై
యడరెడుగొల్లకన్నెలవా♦హా తొలుబాముల నేమి నోఁచిరో. 108
సీ. తెలిదమ్మికంటివా♦తెఱ యాన మం దెంత, పెనుపంతఁ గుందెనో♦పిల్లఁగ్రోవి
రక్కసిగొంగపే♦రక్కున వ్రాలునం,దుల కేమి నోఁచెనో♦తొలసిపేరు
సిరితేనినిద్దంపుఁ♦జెక్కులబ్బఁగ నెంత, గొలిచెనో మును గొండ♦గోఁగుఁబువ్వు
లాలకాపరిమేన♦నలరంగ నేమేలు, సలిపెనో హొంబట్టు♦సన్నసాలు
తే. చుక్కవాల్దాల్పునముఁగునై ♦వోడుమ్రోలఁ, దొడరి యానయంబు నాడంగఁ♦బడసినట్టి
పురిపులుఁగుమొత్త మెనతేని♦పున్నియంబు, లేమి చేసెనొ సెగకంటి♦సామిఁ గూర్చి.
చ. దిట మగుచెల్వముం గొనముఁ ♦ దేజును గల్గినముద్దుగుమ్మకుం
దటుకున నొక్కపాలసునిఁ ♦ దారిచి బిగ్గర నంటఁ గట్టి చొ
క్కట మగు నేపు వాని కొక ♦ గ్రద్దతిజాడలచేడెఁ గూరుచుం
గటకట తమ్మిచూలి కొఱ ♦ గాములు బాములుగాఁ దలంచెదన్. 110
సీ. ముసిఁడిమ్రాఁకునఁ బండ్లు♦పస మీఱఁ గల్గించి, యించున కేల ఫుట్టించఁ దయ్యెఁ
బిల్లగడ్డకుఁ దావి♦పెల్లుగా నొనగూర్చి, కుందనంబున కేల♦కూర్పఁ దయ్యెఁ
బందిపెంటికి నైదు♦పదియుఁ గూనల నిచ్చి, పొసఁగ నేనిక కేల♦యొసఁగఁదయ్యెఁ
గాకిపిట్టకుఁ జాలఁ♦గడతేని బ్రదు కిడి, చిలుకకుఁ దడ వేల♦చేయఁ దయ్యెఁ
తే గొలముకొఱంత గరాసుల♦కలవిగాని, దొరతనము గూర్చి కడుబల్లి♦దుల క దేల
తిరిప మెత్తంగఁ జేసె న♦ద్దిర కరంబు, వింత లయ్యెను జదువుల♦వేల్పుపనులు. 111
వ. అని మఱియును. 112

తే. పాలమున్నీటిగారాపుఁ♦బట్టిమగఁడు, వేడుకలు మీఱ నవుఁ బెండ్లి♦యాడెనేని
గొప్పచింబోతుకదుపులఁ♦గూర్చి నీకుఁ, గావువెట్టింతుఁ జమ్మి యో♦గంగనమ్మ. 113

తే. పూని యాదలఁ దలఁ బ్రాలు♦వోసి తాళి, బొట్టు మరుతండ్రి తనమెడఁ♦గట్టెనేని
వెండిపువ్వుల నపరంజి♦విరులచేతఁ, జెలఁగ నించెదఁ గోరియో♦చిలువతాల్ప. 114

క. తనతలపై నిడి బల్లిదుఁ, డను వొప్పఁగఁ గ్రొత్తముత్తి♦యపుఁదలఁబ్రాల్వో
సినఁ దఱుఁగనియుండ్రంబులు, వెనకయ్యా నీకొసఁగుదుఁ♦బ్రిదులనిబత్తిన్. 115

క. అని యెడ యొదవనికోర్కుల, మునుఁగుచు నిలువేలుపులకు♦మ్రొక్కుచు నాక్రొ
న్ననఁబోఁడి పలుతెఱంగులఁ, దనలోనం దానె యపుడు♦తలఁచుచు నుండెన్. 116

తే. అనుచు గ్రశ్రవసుఁడింపు♦మానర నెల్ల, తపసి యిండ్లను నెఱిఁగింపఁ♦దనివి సనక
వారలవ్వలికతయును♦వలను మీఱఁ, దెలుపవే యని సద్దతోఁ♦బలుకుటయును.

ఆ. మత్తగిల్లుసత్తు♦గిత్తతత్తడి నెక్కి, మిత్తి మొత్తి సత్తి♦నత్తి బత్తిఁ
బత్తిరిడిన ముత్తి♦బుత్తులు రెండును, నొత్తిగుత్తగట్టు♦చుండు నోడ. 118

ఉత్సాహ. మొలను దోలుఁ దలను జాలు♦మొనలవాలు నిండువె
న్నెలలఁ బోలు నొడలిడాలు♦నీటు దేలు విల్కమైఁ
జెలఁగు నాలు మలను బ్రోలుఁ♦జెడని పేలుఁ గల్గి ని
చ్చలును సోలు కొనుచుఁ గ్రోలు♦జగము తేలువేలుపా.

గద్యము. ఇది శ్రీమదుమారమణకరుణాకటాక్షనిరీక్షణసంలబ్ధసరసకవితాసామ్రాజ్యధురంధర ఘనయశోబంధుర కౌండిన్యసగోత్రపవిత్ర కూచిమంచి గంగనామాత్యపుత్త్ర బుధజనవిధేయ తిమ్మయనామధేయ ప్రణీతం బైన నీలాసుందరీపరిణయం బనునచ్చతెనుఁగుఁ బ్రబంధంబునందుఁ బ్రథమాశ్వాసము.

శ్రీరస్తు.

నీలాసుందరీపరిణయము.

ద్వితీయాశ్వాసము.

క. సిరుల నిరవొందుగట్టుల, దొరకూరిమిపట్టిఁ గూడి ♦ తోరపుహొయలం
దిర మగు నెమ్మిం జెలఁగుచు, సరిమీఱినవన్నెకాఁడ! ♦ జగములఱేఁడా! 1

తే. విను నిరాబారి ఱేండ్ల క♦వ్వెట్టచెవుల, తపసిరాయఁడు దనదు డెం♦దంపుఁదమ్మిఁ
గ్రమ్ముకొను వేడ్కనవ్వాలి♦కత యుఁజాల, నెలమి నెఱిఁగింపఁ గాఁబూని♦యిట్టులనియె.

బ్రాహ్మణుఁడు నందునితో వివాహవార్తను మాటాడుట.

ఉ. బల్లిదులార! నందుఁ డను♦ప న్మను వెళ్లి నజన్నిగట్టు ప్రే
పల్లెకు సంతసంబు మదిఁ ♦ బర్వఁగఁ గ్రమ్మఱఁ బోయి వేగ యా
గొల్లకొలంపుఁబాల్కడలి ♦ క్రొన్నెలఁ గన్గొని వాని కెంతయుం
దెల్లమి గాఁగ నిట్లనుచుఁ ♦ దెల్పఁ దొడంగెను నేర్పు పెంపునన్. 3

క. ఒడయండ! నీదుపంపునఁ, గడువడిఁ జని నీమఱందిఁ ♦ గనుఁగొని యతఁ డ
య్యెడ నిడుపూజల నెంతయు, నడరఁగఁ గైకొని కరంబు ♦ సర్మిలి మీఱన్. 4

ఆ. అతనిసేమ మెల్ల ♦ నరసిఁ పిదప మీ, సేమ మతని కెఱుఁగఁ జెప్పి మేలి
రతనములఁ దనర్చు ♦ దవణమ్ములును బట్టుఁ, బుట్టములను మిగులఁ♦ బుడుకు లంది. 5

క. వచ్చు నెడం దనకన్నియఁ, దెచ్చి యతం డెదుట నిలిపి ♦ దీనికి నెన యై
మెచ్చు గను పెండ్లికొడుకును, నిచ్చలముగఁ దెల్పుమనుచు♦నెఱిఁ బల్కుటయున్.

తే. నీకు మేనల్లుఁ డగువెన్ను♦నికి నొసంగు, చాన నని పల్క నతఁ డంత♦సంతసిల్ల
వేయిదెఱఁగుల మీ కిది ♦విన్నవించి,కర్జమున గూర్పు మని కోర్కి♦గదురఁ బల్కె.

క. కుందనపుబొమ్మపోలిక, నందంబుల కెల్ల నిక్క ♦ యగునమ్ముద్దుం
గెందలిరుఁబోఁడిఁ బెండిలిఁ, బొందుగ నొనగూర్పు పసిఁడి♦పుట్టము దొరకున్. 8

తే. తడయఁ బనిలేదు మేల్పని♦తగినచోటఁ, దగిన నొనరింపు మనుచుఁ బె♦ద్దలు గడంగి
యాడుచుందురు గావున♦నతనితోడ, వియ్యమందంగఁ దగుఁ జుమ్ము♦ వేయు నేల?.

క. అని బాఁపనయ్య యిత్తెఱఁ, గున నేర్పున విన్నవింప♦ గొల్లల ఱేఁ డ
ప్పని కియ్యకొని కరంబున, దనమదిఁ గడలేనివేడ్కఁ ♦ దనరుచు నుండెన్. 10

కృష్ణునికి బ్రాహ్మణుఁడు నీలను వర్ణించి తెల్పుట.

తే. పాఱుఁ డప్పు డెదఁ గడుఁ బెంపు♦మీఱ నెలమి, నాలకాపరికడను డా♦యంగఁ జేరి
సంతసంబున నతనితో♦నంత కంత, కింపు దళుకొత్త మెల్లన ♦ నిట్టు లనియె. 11

సీ. విను సామి! నీతండ్రి♦పనుపున నీమామ, యగుకుంభకునియింటి♦ కరుగుదెంచి
యతనిసేమం బెల్ల ♦ నారసి మీసేమ, మెలమితో నతనికిఁ ♦ దెలియఁ జెప్పి
యమ్మేటి యిచ్చుమాని♦కమ్ములు సొమ్ములు, వలువలుఁ గైకొని ♦ వచ్చునెడను
దనముద్దుఁబట్టి నీ♦లను దోడితెచ్చి యొం, తయు నెమ్మి దీనికిఁ ♦ దగినపెండ్లి
తే. కొడుకుఁ దెల్పు మటంచు నన్ ♦ గూర్మి నడిగి
మిమ్ముఁ జెప్పిన నతఁ డప్పు ♦ డెమ్మె నలరి
నందునకు మీకు నెఱిఁగించి ♦ పొందు మీఱ
నయ్య! యిప్పని యొడఁగూర్పు ♦ మనుచు వేఁడె. 12

తే. జాను మీఱినచానయు ♦ మేనమామ
కూఁతురును లేఁతపరువంపు♦గుబ్బెతయును
నెనరు కదిసిన దగుటను ♦ నీకు దాని
కోర్కు లివురొత్తఁ దవులుకోఁ ♦ గూడు నొడయ!. 13

క. ఆకన్నియసొబగు మో, రాకాసులసూడ! పాఁప ♦ ఱేకొమ్మలయం
దేకడ నరసిన లేదు సు,మీ కడను యిఁకేల తెల్ప ♦ మీకడ మఱియున్. 14

ఆ. చామమోముగోము ♦ చందమామను గెల్వఁ, జాలు మేలు తేనె ♦ జాలుఁ బోలు
గలికిపలుకుఁబలుకు ♦ లలవెలందుక గొన, బారునారు తేఁటి♦బారుఁ గేరు. 15

ఉ. చిందము చందమామ నుడి ♦ సింగము రిక్కలు నవ్వుఁబువ్వు మేల్
చెందొవ లద్దముల్ చివురు ♦ చిల్వ మెఱుంగు ల్తీఁగ ల్దొన ల్నన
లుక్కెందన మంచబోదలును ♦ గుబ్బలు న్మగఱాలతిన్నెలుం
బొందుగఁ గూర్చి యమ్మెఱుఁగుఁ♦బోఁడిని నల్వ యొనర్పెఁబోలుఁ బో. 16

సీ. అడుగులు చెందొవ ♦ లారు తుమ్మెదబారు, కన్నులు వాలిక♦గండుమీలు
కుత్తుక చిందంబు ♦ గుబ్బలు జక్కవ, ల్నెమ్మోము విరిదమ్మి ♦ నెఱులు నాఁచు
నగవులు నురువులు ♦ నడలు రాయంచలు, మ్రుక్కులు తరఁగలు ♦ పొక్కిలి సుడి
మీఁగాళ్లు తాఁబేళ్లు♦మెఱుఁగుఁజేతులు తూండ్లు, చెన్నారుపిఱుఁదులు♦దిన్నియలును
తే. గాఁగ ననయంబుఁ బలుసోయ♦గంపుఁగొలఁకు
నాఁగ నలు వొందు నయ్యోల♦నాఁగబాగుఁ
బొగడ నలవియె పలుకుల♦పొలఁతికైనఁ
జెలువదొరకైన మఱియు న♦న్నలువకైన. 17

ఆ. కెంపుఁ బెంపడంప ♦ సొంపగువాతెఱ, మిన్నుఁ జెన్ను నెన్నుఁ ♦ గన్నెనడుము
మీల నేలఁ జాలు ♦ వాలుఁగన్నుంగవ, తేఁటిదాటు మీటు ♦ బోటికురులు. 18

చ. పలుకులఁ దేనె లూరు మెయి ♦ బంగరునిగ్గులు దేఱుఁ జూపులం
దళుకులు మీఱుఁ జెక్కులను ♦ దద్దయు ముద్దులు గాఱు మోమున
న్వల పలరారుఁ గ్రొమ్మొగులు ♦ వన్నియఁ గేరును గొప్పు తీరహా!
చిలుకలకొల్కి సౌరు నెఱిఁ ♦ జెప్పఁగ నల్వకు నైనఁ దీరునే?. 19

సీ. ఎలనాఁగతుఱుమున ♦ కెనగాక తుమ్మెద, కొదనుకూటువులు ప♦ల్లోవలు దూఱెఁ
జానవేనలితోడ ♦ సరిగాక యొడలిచూ,పులదొరగతనముల్ ♦ పూరిఁ గఱచె
ననఁబోఁడినునుఁగొప్పు♦నకు దీటుగాక ని,చ్చలును జీఁకటులు మూ♦లలను డాఁగెఁ
గడుముద్దుగుమ్మక్రొ♦మ్ముడితోడ దొరగాక, తోలుముబ్బుతుటుములు♦మలలఁ బట్టెఁ
తే. జూపఱకుఁ గొలఁదికి మీఱు♦సొంపు నింపుఁ, బెంపుఁ గలయలచెలిచెలు♦వంపు నెఱుల
గుంపునకు జోకగాక ని♦ద్దంపునాఁచు, జొంపములు నీటఁ బడుఁ గడుఁ♦దెంపుచేసి.

తే. మగువ మొగమున కెన గాక♦మిగులఁ బొగిలి
తొగలచెలికాఁడు పదియాఱు♦తునియ లయ్యె
సిరుల కిర వగు నెత్తమ్మి♦విరి దలంకి
యొయ్య నొయ్యన వేమాఱు ♦ వ్రయ్య లయ్యె. 21

క. పగడము మంకెనవిరియును, జిగురాకును దొండపండుఁ ♦ జెందిరమును సొం
పగుతమ్మికెంపుగుంపును, మగుదనిగారంపుఁదొగరు ♦ మోవికి దొరయే. 22

ఉ. పట్టికముంచె క్రొన్ననల♦బంతులు గంధము గోరు నాటఁగ
న్నట్టిగ నుండుఁ గొండలను♦గైకొన నబ్బక పోవు జక్కవల్
పట్టుగ రాసినం గరఁగి ♦ పారెడు మేలిపసిండిగిండ్లు నిం
కెట్టుగ నీ డనం బొసఁగు ♦ నింతిమిటారపుగుబ్బదోయికిన్. 23

క. కొండలమెండును మాఱెటి, పండులసోయగము జక్క♦వలకూడిక పూఁ
జెండులపసయును బంగరు, కుండలమెఱుఁగు న్వెలంది♦గుబ్బల కడఁగున్. 24

తే. ఆలరుపొక్కిటిపొన్నపూ♦వలన వెడలి, కులుకుఁజన్గుబ్బతమ్మిమొ♦గ్గలకు సాగు
జమిలిముక్కాలికొదమపెం♦జాలనంగ, నలరుఁబోఁడికి మెఱుఁగారు♦నారుదనరు.

ఉ. దానిపిఱుందునందమును ♦ దానిమిటారపుటారుసౌరునున్
దానివెడందపెందుఱుము ♦ దానిచొకారపుగబ్బిగుబ్బలున్
దానిజగానిగారమును ♦ దానియొయారపుఁదళుక్కుఁజూపులున్
దానిమొగంబుఁ గన్న జడ♦దారుల కైన విరాళి మెత్తదే? 26

సీ. వలపులదీవి కెం♦దలిరుజొంపముమావి, మరునిపూఁదూపుచే♦మంతిబంతి
యున్నులితలమిన్న ♦ రాణిముత్తెపుఁగ్రోవ, పండువెన్నెలనిగ్గు♦బలుకుఁజిలుక

కప్పురంపుబరణి ని♦ల్కడఁ గన్నక్రొమ్మించు, పగడపుఁదీవ మే♦ల్పసిఁడిబొమ్మ
కొదమరాయంచ కు♦లుకుమిటారి వెన్నెల, గని చోకారపుమాని♦కములమూట
తే. యామునేనుఁగుగున్న యొ♦య్యారములకుఁ, దీయకస్తురిలప్ప సొం♦పారుపికిలి
చెండు నాఁగఁ దనర్చి యా♦చ్చెరవుమీఱఁ, దద్దయుఁ జెలంగుఁ జొమ్మయ♦మ్ముద్దుగుమ్మ.
మ. పలుకుశ్వేయుం నీకేల యాచెలువ యా♦బంగారుకీల్బొమ్మ యా
కులుకుం బాయపుఁగల్కి యాపలఁతి యా♦గొజ్జెంగపూబంతి యా
యలరుంబోఁడులమిన్న యాముగుద యా♦యందంపురాచిల్క యా
వలపుంగ్రపుదీవి యామగువ యా♦వాల్గంటి నీకే తగున్. 28
తే. చక్కఁదనమును♦గొనమును జవ్వనంబు, మక్కువయుఁ బ్రోడతనమును♦నిక్కువంబుఁ
దాలిమియుఁ గల్గుసిగ్గాలి♦ నేలునాని, కారయఁగ వేల్పురాచప్రో♦ల్గోర నేల?
చ. చెలువుఁడ! నీయెడం జెవులు♦ చీఁదఱఁ జెంచఁగఁ జెక్కులాగులం
బలుకఁగ నేల? యాతలిరుఁ♦బాయపుటన్నులమిన్న చెల్మి నీ
కలవడెనేని మేలిపది♦యాఱవవన్నెపసిండితోడ వే
ల్పులదొరమానికంపురవఁ♦ బొందుగఁ గూర్చినచంద మౌఁ జుమీ. 30
తే. ప్రోడలై చూడఁ దగుగొల్ల♦పూవుఁబోండ్ల, చెలిమి గల దని దానిపైఁ♦దలఁపుమాన
వలదు సుమీ! మంచిపనసపం♦డులనొసంగు, జాణలకు మావిపండులు♦చవియ కావె?
తే. కమ్మవిల్కానిచేతిపూఁ♦గొమ్మ ముద్దుగుమ్మ నిద్దంపుజాళువా♦బొమ్మ వలపు
క్రమ్మ నిమ్మగుకప్పురంపు♦దిమ్మసుమ్ము, కొమ్మ నెమ్మె దలిర్పఁ గై♦కొమ్మ లెమ్మ.

నీలయందలివలపును గృష్ణుఁడు విప్రునితోఁ జెప్పుట.

క. అని పంటపలఁతిజేజే, వినిపించిన నాలకించి♦ వ్రేతలమేల్వాఁ
డైన తేనికొర్కు లెదలో, నన లెత్తఁగ నతనిఁ జూచి♦ నగుచుం బలికెన్. 33
ఉ. ముందొకకర్జ మూని చని♦ముద్దులగుమ్మ నొకర్తు నక్కడం
బొందిక సేసి రాసిరులు♦పూన్చుచు వేమఱు పీనుదోయికి
న్విం దొనరించి తా మిగుల♦నేర్పున నోబలు సేలవేల్ప! మే
ల్పొందగఁ మీకుఁ జెల్లుఁగద♦పొల్పుగ మేల్పను లెల్లఁ గూర్పఁగన్. 34
క. చెన్నొందవెడుసన్నవలాఁ, గన్నారం గన్న లలరఁ♦గన్గొనియెడు మే
లెన్నఁడు గల్గునొకో యని, యెన్నెదఁ జొమ్మయ్య మిగుల♦నెదలో నెపుడున్. 35
సీ. కలికినెమ్మోము జా♦బిలిరంగు లొదవక, చెలువంపుఁగనుఁదోవల్♦చెలఁగు టెట్లు?
సకియనుంగెమ్మోవి♦చక్కెర లుట్టక, పలుకాఁక పెనుదప్పి♦వదలు టెట్లు?
లెలనాఁగబిగికవుం♦గిలిజోడు దొడుగక, యెద నంటుబలుతూపు♦లెడలు టెట్లు?
కొమ్మసింగారంపుఁ♦గోఁకనం జేలక, బలువిరాలవుపెట్టు♦ దొలఁగు టెట్లు

తే. మెలఁతుకలమిన్న నిద్దంపు◆మేల్పసిండి, గలుగ నుండిన మదిలోన◆గాట మగుచు
నిచ్చలును హెచ్చుకలఁక ని◆వ్వచ్చరంబు, విడుచు టెటు లింకఁ బరికింపఁ◆బుడమివేల్ప!

తే. కలుకఁ బాయంపుముద్దుల◆గుమ్మ గలుగు, సొగసు కానికిఁ దెఱగంటి◆విరులఁ బోండ్లుఁ
బులుఁగురాచేడియలును జ◆క్కులవెలందు, కలును వీనులకంటిచె◆ల్వలు నిఁ కేల? 37

క. కన్నియలా గంతయు నిటు, విన్నప్పటినుండి తలఁపు◆ వేఱొకపనిపైఁ
జెన్నలర దెన్నితెఱఁగుల, నన్నెలఁతుకఁ గూర్మిఁ బెండ్లి◆యాడెదఁ జుమ్మీ. 38

తే. జాళువాబొమ్మ కెన యనఁ◆జాలువాలుఁ, గంటి నన్నన్న కన్నులఁ◆గంటి నేని
వలవ కున్నను నీకు మే◆ల్వలువ లిత్తు, నేలవేలుప! యిఁక వేయు◆నేల? వినుము. 39

చ. అని తెలిదమ్మికంటి మది◆నంటి పెనంగొనుకూర్మి నాడినం
గనుఁగొని జన్నిగట్లతల◆కట్టపు డెంతయు నుబ్బి సామి! నీ
కనికర మింత నాపయినిఁ◆గల్గినఁ జాలుఁ గొఱంత యేమి యం
చును వెర వొప్ప నిట్టు లను◆చుం బొగడంగఁ దొడంగె నద్దొరన్. 40

కృష్ణుని విప్రుఁడు పొగడుట.

దండకము. సిరిమగఁడ! నిన్నుం దిరంబొప్ప నప్పాఁప ఱేఁ డట్టిరాయంచవార్వంబుజో
దైన నోరార నగ్గింపలేరన్న చోఁ బిన్న తెల్లెన్నఁగాఁ జాలువా? రెన్న నోయన్న!
మున్గూళ్ళ రాకాసిబల్మూకటుల వర్షోపఁగా లేక వెన్వ్రేగునన్ లోఁగు నమ్మన్నుఁ బూఁ
బోఁడికై బ్రోవులై కూడి జేజేదొరల్ వేఁడఁగా వేడబం బొప్ప నివ్వేస మిట్లూని తా
నీవు గావించుచెయ్యుల్లకౌజెం బూని వాక్రువ్వ నెవ్వారికిం దీరు? మున్మీనువై నూని
మున్నీరు సొత్తెంచి ప్రాఁబల్కుమచ్చున్నడి న్వ్రిచ్చి నెత్తమ్మిపూఁజూలి నుబ్బింపవా?
పెంపు రాణింపఁ దొల్వేల్పులు న్వేల్పులుం గూడి పాలేఱు వేత్రచ్చుచో మేటితా మే
టివై యెత్తి మవ్వంపుఁగవ్వంబుగ ట్టేపున న్వేఁపునం దాల్పవా? నేలయెల్లం బగం
గొంచుఁ బెంజిల్వరా లెంకికిం బాఱు నాజాళువాకంటిరేద్రిమ్మరిన్ జన్నపుంబందివై
క్రుమ్మవా? కన్నపట్టిన్ వలిం బట్టి కాఱించునవ్వేల్పుసూడేలికం జక్కఁగా నుక్కఁ
గంబంబునం బుట్టి చక్కాడవా? గుజ్జురూపూని మూఁడంజలన్ముజ్జగంబుల్ గరంబొప్ప
వాఁకట్టి చాగంపుబల్ రక్కసుం గ్రిందికిం ద్రొక్కవా? గండ్రగొడ్డంట ముయ్యేడు
మాఱుల్ కడుందిట్టవై గట్టిగా నేలఱేండ్లం బడంగొట్టవా? గోతికై కోఁతు లాయొడ్డు
లుం గొల్వఁగా నుప్పుసంద్రంబుఁ బూఁదోఁటకాల్వన్ వలెన్ దాఁటి చాల్పెంపులల్
గల్గురాకాసిఁ బోకార్పవా? దుక్కివాల్ పూని పేరుక్కునన్ రేఁగవా? మ్రాఁకులోఁ
దూటి తొల్వేల్పుఁ బూఁబోండ్లబల్నోము లొక్కుమ్మడిన్ బన్న మొందింపవా? దొడ్డ
గుఱ్ఱంబుపై నెక్కి యుప్పొంగుచుం దుల్వరాపోఁ జాలం దీర్పవా? దేవరా! నీవె కా
కేలుఁ బూబెద్దవై తద్దయు న్నేర్పుతో నీజగం బెల్లఁ బుట్టించి వెన్నుండవై నిచ్చలు న్మ

చ్చికం బ్రోచి యామీఁద ముక్కంటివై తిర్థు వెల్లప్పుడు న్నీమెయి న్నల్వగ్రుడ్డుంగము త్మేడిపండ్లున్వలెం బ్రోవులై యుండు నీబూటకం బెవ్వరున్నేటుగా నారయన్ లేరుగా! నిన్నుఁ బేర్కొన్నఁ గన్గొన్న నీబల్లిదంపుంగతల్ విన్న దోసంబులెల్ల న్వేసం బాయు నీమెట్టకెందామరం బుట్టి చెన్నారుమిన్నేటినీ రింత మై సోఁకఁ బున్నెంబు లెన్నే నియుంగల్గు నివృత్తితోఁ గొల్వఁగా లేక తాటోటులై పెక్కిల్లాండ్రనుం బండ్లు నుం బుత్తడుల్ మేడలు న్మాడలుం గోకలున్ రూకలున్ గొబ్బిలు న్బబ్బిలున్ మేడలు న్గోడలుం జూచి వేసారకే కాఁపురంబు ల్థిరం బంచు డెందంబుల న్నమ్మి తారూరకే మేనులం బాసి యామీఁదట న్దుంతబాబావజీరుండు గాఱింప మీఱున్ దోసంగుల్ వెసం బొంద వారిం దగం జూచి బిట్టేడ్చుచందంబులన్ రోసి యిల్లాసి తారెల్ల చెయ్యు ల్విడంగోసి కారాకులు న్దుంపలు న్మెక్కి లోఁ జొక్కుచుం బ్రాఁతపల్కుంగొన ల్వా రెనుంగాంచి మేల్దివ్వితో లోనివెల్గుం గనుంగొంచు వేమాఱు మైసోల్మిరాబారు లెల్ల న్దిటం బొప్ప నిన్ గానఁగానేర రెవ్వారికిం గీడు గావింపఁగా నోడి యేకోర్కులు న్వీడి నీపైఁదలం పెప్పుడు న్నిల్పి లోఁ దాల్మి దైవాఱఁగాఁ జెయ్వులేమైన నీకప్పనం బంచుఁ బూఁట ల్విడిం ద్రోచునాబల్లిదు ల్నీకు విందు ల్గదా! నీవు కూర్మిం గనుం గొన్నచోఁగాక నే నిన్నుఁ గొండాడఁగా నెంతవాఁడ న్నిజం బొప్ప నన్నల్లవు న్నీవె వెన్నుండవు న్నీవె ముక్కంటివి న్నీవె జాబిల్లివిం బ్రొద్దవు న్గాడ్పువు న్నీవె ప్రాఁబల్కులు న్నీవె సంద్రంబులు న్నీవె గట్టుంగముల్ మ్రాఁకులు న్వాఁకలు న్నీవె కా నంచి నివృత్తి నేప్రొద్దునుం గొల్చెదన్.

తే. అనుచుఁ గైవార మొనరించు నవ్వెలంతి, మన్ను వేలుపు మేల్పంతి మదికి మీఱ
వేడ్క లొనగూర్చి పనిచియ వ్వెన్నుమెచ్చు, చెలువ చెలువం బెపలుకుఱుఁ దలఁచుచుండె.

{ కాలనేమికొడుకు లాఁబోతులై పుట్టి జగములను గాసిఁ బెట్టుట. }

సీ. అంతట మిథిలలో నలకుంభకునియింట, మును కాలనేమికి ననుఁగుఁగొడుకు
లగుతుల్వరక్కసు లాఱునొక్కరు దొడ్డ, యాఁబోతులై పుట్టి రచ్చెరువుగఁ
జొట్టువాల్దాలుపు నూడు లెంతయుఁ గ్రొవ్వి, యొనలేనిలావున నెల్లకడల
మెలఁగుచు సని నెల్ల మేయుచుఁ గోడలు, వెలుగులు పెండెము ల్వ్రయ్యఁగ ద్రొక్కి

తే. దొడ్డిపట్టుల నిల్వక త్రోవ నెవరి, నెదిరికొమ్ములఁ గుమ్మచుఁ గదిసి కోడె
తఱపులను బొడ్చుచును వడిఁ దవిలి అంకె, లిడుచుఁ బొగరెక్కియుక్కన నదరి రెలమి.

క. బెబ్బులులనైన మార్కొన, నబ్బురపుం జేవ గలిగి యాసతిగిబ్బల్
నిబ్బరముగ నాఁడెంపుర, గుబ్బలు లిటు లయ్యె నేమొకో యన నలరున్. 44

ఆఁబోతులయుపద్రవమును బ్రజలు రాజుతోఁ జెప్పుట.

క. చెలరేఁగి యిట్టు లెల్లెడఁ, గలయం ద్రిమ్మరుచుఁ జాల ♦ గాసి యొనర్పం
దలఁకి ప్రజ లెల్ల నపుడ, గ్గల మగుకడగండ్లఁ జిక్కి ♦ గములై సరగన్. 45

తే. పనసపండులు దబ్బపం, డ్లనఁటిపండు, లీతపండులు టెంకాయ ♦ లిప్పపూలు
చెఱకుఁగోలలు దేవియ ♦ ల్లఱుముగాను, గొనుచుఁ బఱతెంచి రెకిమీని ♦ కొలువునకును.

తే. అరిగి మెల్లన గవనికా ♦ పరులచేత, నేలికకుఁ దమరాకడ ♦ యెఱుఁగఁ జెప్పి
యతని యానతిఁ గైకొని ♦ వెతలు మఱచి, నగుచు నందఱు గొబ్బున ♦ నగరుసొచ్చి.

సీ. మగమానికములక్రొ ♦ న్నిగనిగల్ దులకింప, బలుతమ్మికెంపు మే ♦ ల్వసలు నింప
రేరాచఱాచాయ ♦ కేళివల నలరంగఁ, బులుఁగుఱాపచ్చరం ♦ గులు పొసంగఁ
కఱిరతనంపుఁజొ ♦ క్కుపసిరు ల్దుబికొత్తఁ, బగడంపుగుంపు కెం ♦ జిగి యొనర్పఁ
దెలిక్రొత్తముత్తియం ♦ బులడాల్దువాళింప, వెలుఁగురాఱాహొరం ♦ గులు వెలుంగ

తే. మఱియుఁ బేరగు నాఁడెంపు ♦ మానికంపు, గముల నిద్దంపువన్నియ ♦ ల్గడలుకొనఁగ
నందముల కెల్ల నుక్కుప ♦ ట్టనఁగఁ జాలు, మేలిపని నొప్పుజాళువా ♦ మేడలోన.

తే. దొరలుమన్నీలుచెలులుబం ♦ ధుగులు జెట్లు, బంట్లు కబ్బంపుఁగూర్పరు ♦ ల్పాటగాండ్రు
గడనచేడియ లూడిగీల్ ♦ గాణ లొజ్జ, బాఁపనయ్యలు దీర్పరుల్ ♦ బలసి కొలువ.

సీ. బంగారుఁదగటుదు ♦ ప్పటిచెఱంగులరంగు, మేచాయకోకక్రొ ♦ త్తమెఱుఁగు చూప
బలుముత్తియపుఁజొక ♦ టులడాలు నిద్దంపు, బవిరిగడ్డముమీఁదఁ ♦ జవుకళింపఁ
బూపవెన్నెలతేఱఁ ♦ బోలునన్నొసలిపై, జిలుఁగుఁగస్తురిబొట్టు ♦ చెలువుమీఱ
సొగసుగా విరిసరుల్ ♦ చుట్టి గట్టిగ నిడ్డ, సిగ పెంపునాఁడెంపు ♦ సిరుల నీన

తే. గొప్పరతనంపుఁబలకము ♦ ల్గొలుసులుంగ, రములు మురువులు సింగార ♦ మమరఁబూని
వేడ్కచిగురొత్త రెండవ ♦ వేల్పుతేని, కరణిఁ గొలువున్నదొరఁ బొడ ♦ గాంచి యపుడు.

తే. తమరు గొని చన్నసరకు లెం ♦ తయును బత్తి, నప్పనము సేసి మిగులజో ♦ హారులొసఁగి
కేల్గవలు మోడ్చుకొని యొక ♦ క్రేవ నిలిచి, యెదలఁగొంకుచు వాక్రుచ్చి ♦ రిట్టులనుచు.

క. దేవర! నీ ప్రజలను, బ్రోవఁగ నిన్నాళ్లదాఁకఁ ♦ బొదలుచు మేమున్
తీవి దలిర్పఁగ నెదలో, నేవెఱపును లేక యుంటి ♦ మెడపలనికడిమిన్. 52

క. ఇప్పుడు నిదె యచ్చెరువై, చెప్పంగా రానిదొడ్డ ♦ చేటొనగూడెం
దప్పక యాలింపుము నీ, విప్పట్టునఁ గినుక లేక ♦ యెలమి దలిర్పన్. 53

ఉ. గొల్లలనాయఁడై పరఁగు ♦ సంభమమంద న దేమివింతయో
కల్లరిగిబ్బ లేడు పొడ ♦ గట్టి ప్రజం గడు గాసిఁ బెట్టుచుం
గొల్లగ నెల్లపైరులను ♦ గొంకును జంకును లేక మేయఁగాఁ
దల్లడమంది వచ్చితిమి ♦ తద్దయు మీ కిది తెల్పుకోరికన్. 54

క. గిబ్బ లవి కాఁపువారల, గొట్టున నొకముద్దఁ జేసి♦కొని మ్రింగుఁజుమీ
దబ్బఱలుగఁ జూడకు మో, యబ్బా! బెబ్బులులకైన ♦ నటు జంకుదుమే? 55

క. చలపాడిచి అంకె లిడుచును, బలుమఱు ముంగాళ్లఁ ద్రవ్వి ♦ బలువిడిఁ బసికాఁ
పులఁ గ్రుమ్మి విడుచుఁ బైకొని, పాలమంతయు నవియొయగుచుఁ♦బొగరు సెలంగన్.

తే. ఆసుఁదోఁటలు నుగ్గాడి ♦ యరఁటితోఁట, లెల్ల మల్లడిగొనఁ ద్రొక్కి ♦ యుల్లికంద
పసుపుఁదోఁటలు జంగిలి ♦ కసవుబీళ్లు, చెఱకుఁదోఁటలు పండిన♦చేలుఁ దీర్చె. 57

క. ఓరాయఁడ! యీయంగద, కోరువ తే కిటకు వచ్చె ♦ నూళ్ళన్నియు మే
మూరక దబ్బఱ లాడఁగ, నేరము నూఱార్లకయిన ♦ నీయానసుమీ! 58

{ ఆఁబోతులఁ బట్టింపు మని రాజు
కుంభకున కాజ్ఞాపించుట. }

చ. అన విని నేల తోఁడు వెఱఁ ♦ గందుచు వారల నూఱడించి యి
ప్పని సవరింతుఁ బొం డనుచుఁ ♦ బంపి యొకం గడుఁ గిన్కమీఱ గొ
ల్లనిఁ బిలిపించి నీవు పది♦లంబుగఁ గోడెలఁ బట్టుకున్న నా
మునఁ దనరారుచున్ మొనలు ♦ ముట్టఁగ మేయును బైరు లన్నియున్. 59

క. గట్టిగ నీ విఁక వానిం, బట్టింపుము గాకయున్నఁ ♦ బంటింపక పెం
గట్టనవి కయిన వేసలం, గొట్టింపుము చేయువేనిఁ ♦ గొఱగాదు సుమీ. 60

క. బలుసిరి గలుగుట కొరులం, గలఁచుట యొవ్వారి కయినఁ ♦ గటకట తగునే?
బలిమి గలవాఁడ వగునీ, కలగిబ్బలఁ బట్టరాదె ♦ యాఱడి మేతే? 61

తే. అనుచు నొడయఁడు నుడివిన ♦ విని యతండు
తలఁకి యోతండ్రి! యాకోడి♦యులను బట్టి
గట్టిచేసెద నిఁక నింత ♦ కసరవలవ
దంచుఁ గను వేఁడుకొని యింటి ♦ కరిగె నపుడు. 62

ఆఁబోతులను బట్టం బూని గొల్లలు భంగపడుట.

క. తనచుట్టంబుల నందఱ, బనివడ రావించి తొని♦పలుకులు దెలియన్
వినిపించి గిబ్బలను గొ, బ్బునఁ బట్టఁగ వలయు నంచుఁ ♦ బురికొల్పుటయున్. 63

తే. గొల్ల లెల్లను బెల్లుగ ♦ వల్లియలను
బల్లిదపులంజెపలుపులు ♦ మొల్లముగను
బూని యుష్మేటిపొగరుటాఁ♦బోతుతుటుము
బలిమి మెఱయంగ డాకొని ♦ పట్టఁ దొడఁగి. 64

క. వలతాళ్లు వైచి యుర్వ్యూరఁ, బలుమాఱును దటిమి యురులు ♦ వన్ని కడున్ దొ
డ్డలు నాఁగి మోఁది యోదం,బులు ద్రవ్వియుఁ బెన్కచంద♦ములఁ బొనఁగు సెడన్.

సీ. వలపగ్గములు ద్రెంచి ♦ కలఁబడఁ గొందఱు, బొజ్జలు వ్రయ్యంగఁ ♦ బొడిచి పొడిచి
యెగసి చెంగున దాఁటి ♦ పొగరునఁ గొందఱు, డొక్కలు నలియంగఁ ♦ ద్రొక్కి త్రొక్కి
తోడరి పట్టఁగఁ బోవఁ ♦ బోవఁగినఁ గొందఱుఁ, దలల నెత్తురు లూర్లఁ ♦ దాఁచి తాఁచి
కెరలి పేరము వాటి ♦ యురవడిఁ గొందఱుఁ, దుముదుముగాఁ బుడమిపైఁ ♦ ద్రోచి త్రోచి
తే. గబ్బితనమున హెచ్చి య♦గ్గిబ్బకదుపు, నబ్బురంబుగఁ బట్టంగ ♦ నబ్బకున్న
జబ్బువడి యందఱును గడు ♦ నబ్బురముగ, బొబ్బ లిడుకొంచుఁ బాఱిరి ♦ ప్రోలిదరికి.
క. ఆటువలె బలియుదు వెక్కుం, డ్రటమటమైఁ జన్న విన్న ♦ నగుచున్ మిగులన్
దిటము చెడి గొల్లనాయఁడు, కటకటఁ బడి యింక నెద్ది ♦ కర్జం బనుచున్. 67

ఆఁబోతులం బట్టినవానికి నీల నిచ్చునట్లు కుంభకుఁడు చాటించుట.

తే. కొంతతడ వెంతయును మదిఁ ♦ గుంది యొడయఁ, డేమి గావించునో యింక ♦ నెట్టు లతని
మొఱలఁ దెల్పుదు నీయాము ♦ టాలపోతుఁ, బిండు నెవ్వాఁడు గెల్వఁగ ♦ లండు పూని.
తే. తడయఁబనియేమి మనుసిగ ♦ నయ్య మింక, నెట్టుగావింపనున్నాఁడొ ♦ యెవ్వఁడెఱుఁగు
నబ్బురం బొప్ప నిత్తఱి ♦ నహహ యెట్టి, కీడువడఁ బుట్టెనో యిట్టి ♦ గిబ్బ లేడు.
క. అని యెందు వెరవు దోఁపక, పనివడి యిక్కోడెయులను ♦ బట్టఁగఁ గలజా
ణని కిచ్చెద నీకన్నియ, నని యెల్లెడలందుఁ జాట ♦ ననిచెన్ సరగన్. 70

తండ్రి చాటించుటను విని నీల చింతిలుట.

క. అటుల దనతండ్రి చాటిం, చుట చెలికత్తియలవలనఁ ♦ జొప్పడ విని మి
క్కుట మగువంతలఁ గుందుచు, దిట వింతయు లేక నీల ♦ దిగులెదఁ బొదువన్.
ఉ. అక్కట! తండ్రి యేల మరు♦నయ్యకుఁ బెండ్లి యొనర్తు నంచుఁ బె
న్మక్కువ నుండుచోఁ దెఱఁగు♦మాలినటక్కరి యాలపోతు లి
ట్లెక్కడనుండి కల్గె? నిపు ♦ డెవ్వరు నెవ్వగఁ దీర్చువార ల
మ్మక్క! హుళిక్కి యాస నన♦యంబు మది న్వెతఁ జెంద నాయెఁ గా. 72
క. ఇత్తెఱఁ గింతయు నిపుడా, పుత్తడిదువ్వలువతాలు♦పున కెవ్వారల్
బత్తి నెఱిఁగించి యొనలోఁ, దత్తఱ మంతయును దీర్పఁ ♦ దగియెడువారల్?. 73
తే. వెన్నుఁ డీమాట వీనుల ♦ విన్నయపుడె, వచ్చునో లేక యీపని ♦ కిచ్చయిడఁడొ
వచ్చి గిబ్బలఁ గూల్చునో ♦ వానివలన, వీఁగి యేఁగునో యింక నెద్ది♦వెరవు గలదు?.
తే. సోఁకుమూఁకలఁగొంగ యి♦చ్చోటి కెమ్మె, లూర గొబ్బున వేంచేయ ♦ కుండె నేనిఁ
జెల్లబో యింక నెటువంటి♦చెనఁటిగొల్ల, చేఁటఁబట్టంగ దయ్యంబుఁ♦జేయునో కొ

సీ. దట్టంపుమిన్నాఁక ♦ తరఁగచాల్పునఁ దేలు, తెలిపుల్గు బురదగో♦తులకుఁ జనునె?
పుడుకుమావిన్వలితావి♦పువ్వుఁదేనియ లాను, మగతేఁటి తుమ్మకో♦మ్మలకుఁ జనునె?
తొలుమొగుల్విడుచినుకు♦తెలిమిఁగ్రోల్వానకో, యులబలుమంచుసో♦నలకుఁ జనునె?
పరువంపుఁగ్రొమ్మావి♦పండు లేపున మెక్కు, చిలుక గాటపుటుమ్మె♦త్తలకుఁ జనునె?
తే. పక్కిరాజక్కిదొరచెల్మిఁ♦జక్కఁగోరి, చొక్కుచుండెడు డెంద మ♦మ్మక్క యొక్క
తులువమానిసితోడఁ బొం♦దునకు నిచ్చ, యిడఁగఁ జూచునె తలఁప నె♦య్యెడలనైన?.
తే. పుడమిలోపలమగవాఁడు♦పూని తనకుఁ, గోరిక యగుకల్వకంటిఁ గై♦కొనుచు నుండు
నహహ! తమపదికిచ్చ యా♦నట్లు మెలఁగఁ, గన్నియల కేమిటికి బల్మి♦గలుగ దయ్యె?.
సీ. వ్రేపల్లెనుండి ము ♦ న్నేపుతో నిచటికి, నేల వేలుపుఁ బెద్ద♦యేల వచ్చె?
వచ్చి వచ్చిక మీఱ ♦ హెచ్చుగా హొంబట్టు, సాలుచాలుపుఁగత ♦ లేల తెలిపె?
తెలిపినఁ దండ్రి య♦చ్చెలువున కీజవ, రాలి నిచ్చెద ననియేల పలికెఁ?
పలికినమాట యే♦ర్పాటుగా విని తన, యెదఁ గూర్మి యతనిపై ♦ నేల పొడమెఁ?
తే. పొడమెఁగాకేమి పొగరుటాఁ♦బోతు లేదు, నిత్తెఱంగున దొడ్డిలో ♦ నేల కలిగెఁ?
గలుగుటకు నేల ఱేఁడేల♦కాఁక సేసె?, నయ్యయో దయ్యమునకేమి♦ యనఁగఁగలదు?.
తే. చిలుకవార్వంపుమేటివ♦జీరుఁ గేరు, నాలకాపరిసోయగం ♦ బనువు మీఱఁ
దలఁచినపుడే మొకాని డెం♦దమున దిగులు, పాయఁగా నేర దిఁక నేమి♦సేయుదాన?.
క. ఇప్పని దలిదండ్రులకుం, జెప్పఁగవలె నంచుఁ దలఁప ♦ సిబ్బితి మిగులన్
ముప్పిరిగొనుచుం బైపయిఁ, గప్ప నొరులచాటువారు♦గారే కన్నెల్?. 80
చ. వలనుగ మేలుగీల్గు గుడు♦వం దగువా రని నమ్మి యెంతయుం
జెలిమి దలిర్ప నిత్తెఱఁగుఁ ♦ జెప్పఁగఁ జూచిన సారెసారెకుం
గిలకిల లాడుచు న్నగులఁ ♦ గేకలు గొట్టుదు రింతె కాని చి
క్కులు సడలించి మేలుపనిఁ ♦ గూర్పఁగ నేర్తురె రాచనెచ్చెలుల్?. 81
తే. అలర వలమురితాలుపు♦చెలిమి తనకుఁ, గలుగ కుండిన వేఱొక♦తులువ నింక
వలవ నెవ రేమి చేసినఁ ♦ దలఁక నంచు, నంత కంతకు సగ్గలం ♦ బైనతమిని. 82

నీల మన్మథావస్థలం బడుట.

సీ. కనుదోయికెలఁకులఁ ♦ గ్రమ్ము పెన్నీటిజా, ల్బలితంపుగబ్బిగు♦బ్బలను ముంప
నుడివోనివేఁడినిట్టూర్పుగాడుపుల బ, ల్వడలఁ గెంజిగిమోవి ♦ వాడువాఱ
వెడవిలుకాఁడు బ♦ల్విడి నించుపూవంప, జల్లు పెల్లున మేను ♦ దల్లడిల్ల
దట్టంపువలపులఁ ♦ దమి బెండుకొని సారె, సారెకు గుండియ ♦ జల్లనంగఁ
తే. దాళఁజాలక మదిలోనఁ ♦ దగులు బాళిఁ, గూలి సోలుచుఁ జాల వి♦రాళిఁ దేలి
తేలి నెచ్చెలిబారుఁ బోఁ ♦ దోలి మేలి, పూలపానుపుపై వ్రాలి ♦ వాఁచుఁగంటి.

క. ఊసురసు రనుచుం బొరలును, గసరును బస దఱిఁగి వెసను ♦ గడగడ వడఁకు
న్నిసువున బుసవెట్టును వె,క్కస మగువలరాచసెగలఁ ♦ గ్రాఁగుచు మతియున్.

సీ. తలయూఁచుఁ దనలోనఁ♦దాన నవ్వుఁ గలంగుఁ, గలవరించును బయల్♦గౌఁగిలించుఁ
బిలువకే పలుకుఁ గ♦న్నులు మూయుఁ-జెక్కిటఁ, గై సేర్చు బెదరు న♦ల్గడలు వెదకు
వలిగాడ్పు మూలు నం♦చలఁ దోలుఁ దయ్యంబుఁ, దిట్టు మైత్రోడవులఁ ♦ దీసి వైచు
బోటులఁ గసరు గౌ♦బ్బున లేచి చిల్కల, నడుచుఁ బల్లటుఁ గొప్పు♦విడిచి ముడుచు

తే. నలుకుఁ జిడిముడిపడి సొమ్మ♦సిలు దిటమ్ము, లేక కన్నీరు నించు స♦హించు నొక్కి
లించుఁ బిమ్మిట గొను దత్త♦ఱించుఁ జాల, నలరువిలుదాల్పుతంత్రిపైఁ♦దలఁపు నిలిపి.

చెలికత్తెలు నీలకు బుద్ధులు చెప్పుట.

క. అట్టియెడఁ జెలిమికత్తియ, లట్టియలుగఁ గూడి చేడి♦యం గని యని రీ
బెట్టిదపువగలఁ బొగులుచుఁ, గట్టా నీవిట్లు డయ్యఁ ♦ గాఁ దగునె చెలీ!. 86

తే. కన్నియవుగాని ప్రోడవు ♦ గావు నీవు, పువ్వుఁబోఁడిరో సిగ్గెల్లఁ ♦ బోవ నడిచి
బలుదొసంగులఁ బొరలఁగఁ ♦ బాడె నీకు, నించుకేని యీ మదిలోన ♦ నెంచవకట!.

సీ. అద్దంబు గని తద్ద ♦ నిద్దంపుఁగస్తురి, ముద్దునెన్నొసలిపై ♦ దిద్ద వేమి?
కుప్పలై కప్పున ♦ నొప్పారుపెన్నెఱు, లింపుగా దువ్వి సొ♦గింప వేమి?
యొమ్మె నిమ్ముగ మాని♦కమ్ముల సొమ్ము లం,దమ్ముగా నెమ్మేనఁ ♦ దాల్ప వేమి?
పెట్టెఁ బెట్టినయట్టి♦జట్టిమీఱినపట్టుఁ, బుట్టముల్ మట్టుగాఁ ♦ గట్ట వేమి?

తే. కోరియోరిమి నోరెంబు ♦ గుడువవేమి?, తోడరపలిదావివిరిసరుల్ ♦ ముడువ వేమి?
నునుపుపలుకొత్తఁ బలుకులు♦నుడువ వేమి?, చామ! నీకిది యెటువంటి♦జాడ చెపుమ!.

క. పలుతెఱఁగులఁగలఁగుచు నిటు,వలెఁ గొదుకఁగ నేల? లాఁతి♦వారమె నీకుం?
దలఁపునఁ గలపనియెల్లను, దెలుపవె మాతోడఁ బలికి ♦ దిటముగఁ గలికీ!. 89

క. తగులమునఁ దగిలి నీ వీ, పగిది న్బిగి తఱిఁగి రేయుఁ ♦ బవలు న్మగుల
న్వగలం బొగులఁగఁ దగవా?, మగువా! నగువారి నెట్లు ♦ మదిఁ దలఁప వయో!.

సీ. చిలుకబోదల మచ్చి♦కలు చేసి ముద్దుగు, చిలుకఁ బద్దియములు ♦ చెప్ప రాదె?
తెలిపిట్టగమిఁ జేరఁ ♦ దీసి తద్దయు బుద్ధి, దెలిసి మెల్లన నడల్ ♦ దీర్ప రాదె?
నెమ్మికూటువుల గా♦టమ్ముగాఁ గూరిచి, నెమ్మితో నాటలు ♦ నేర్ప రాదె?
బట్టికాఁడుల నింపు ♦ పుట్టునట్టుగఁ గేలఁ, బట్టి పాటలఁ గఱ♦పంగ రాదె?

తే. చెలఁగి పూఁదీవియలఁ బ్రోది ♦ సేయ రాదె?, మేలిరతనంపుఁబీఁణియ ♦ మీట రాదె?
నలువుగా నెచ్చెలులఁ గూడి♦నవ్వరాదె? కలికి నీడెందమునఁ జిక్కు♦నలుకుమాని?.

చ. కులుకుచుఁ జేరి యాటలకుఁ ♦ గూరిమి నెచ్చెలు లెచ్చరించినం
బలుక వదేమి? యేమఱక ♦ పజ్జల నిల్చినయాశిగంపుటిం

తులఁ గని తద్దయుం గినుక♦తో నదలించెద వేమి వేమఱుం?
జిలుకలకొల్కి! నీవెడఁగుఁ ♦ జిన్నియ లెన్నఁగఁ గ్రొత్త లిత్తఱిన్. 92
క. లేమా! నీవెత మానుప, లేమా మోమోటమున స♦హింపఁగ నిపు డే
లే! మాఱుమాట యొసఁగుము, వేమాఱును దలఁక నేల ♦ వేదుఱు మీఱన్?. 93
తే. చేల! యీబేరజపుఁదనం ♦ బేల! యింక, నాన యింతయు మదిలోన ♦ నానఁబోక
నిచ్చలం బొప్ప మాతోడ ♦ నిచ్చయైన, దెల్ల నెఱిఁగింపు మెంతయుఁ ♦ దెల్లముగను.
క. అని యనుఁగుంజెలు లిత్తెఱఁగునఁ బల్కిన నాలకించి ♦ కోమలి మిగులం
దనడెందంబునఁ గోరిక, లినుమడి యై నెగడ వారి♦కి ట్లని పలికెన్. 95

చెలికత్తెలతో నీల తనతలఁపుఁ దెల్పుట.

తే. వినుఁడు చెలులార! నామాట♦ నెనరు మీఱఁ, దలఁపులోవార లౌమీకు♦ దాఁప నేల?
డెంద మంతయుఁ గతివేల్పు♦నందుఁ దగిలి, మగలఁగా నేర దిఁక నెద్ది♦ వెరవు చెపుఁడ.
ఉ. చక్కెరవింటిజోదు నెక♦సక్కెము లాడఁగఁ జాలుపక్కెరా
జక్కివజీరుచెల్వు చెవి ♦ జక్కఁగ నాటిననాఁటనుండి యి
మ్మక్క! యదేమొకాని యెద ♦ నంటినకూరిమి యంతకంతకున్
వెక్కసమై పెనంగొనుచు ♦ వేమఱుఁ బాయ దిఁకేమి సేయుదున్?. 97
ఆ. మిన్నజిన్నిగట్టు ♦ గ్రొన్నెల వెన్నుని, చెన్నుమీఱ నవ్వు ♦ డెన్న మున్న
విన్నకతన నెపుడుఁ ♦ గన్నులఁ గట్టిన, ట్లున్న దెసము లేక ♦ యన్నులార!. 98
తే. తప్పు లెన్నక మొదలి నే♦ స్తంబుఁ దలఁచి, యిప్పు డిప్పని యొనగూర్పఁ♦ డొప్పమీఱ
మీర లొనరించునట్టియ ♦ మ్మేలు మఱచు, దానఁ గానుజాఁడీ యెందు ♦ జాణలార!. 99
క. అనుచుఁ గడలేనియంగద, గనఁబడ నప్పడఁతి వేఁడి♦కన్నీ రొలుకం
దనతెఱఁ గెఱిఁగించిన విని, యనుగుంజెలు లెల్ల దాని ♦ కని రి ట్లనుచున్. 100

చెలికత్తెలు నీల నెగ్గు లాడుట.

క. కన్నియరో! యంతపని కయి, వన్నెయు వాసియునుదఱిఁగి ♦ వగచెద వకటా!
నిన్నేమి యనఁగఁ గలమా, మున్నరికలు వినుట లేదు ♦ ము న్నెచ్చోటన్. 101
క. లిబ్బులచెలిపెనిమిటిపై, నబ్బురపున్వలపు నిలిపి ♦ యలమట మీఱన్
నిబ్బితి విడిచెదు నీకున్, గబ్బితనం బిట్టు లేల ♦ కలిగెనె పొలఁతీ!. 102
చ. కడఁక యొకింత లేనివలు♦కాఁకలఁ గ్రాఁగుదు లోఁగి ఱాఁగ నై
చిడిముడిపాటుతోఁ జెలులఁ ♦ జెంతలఁ జేరఁగ నీక తద్దయున్
గడుసుఁదనంబుఁ బూని సరి♦కన్నియ లందఱు నవ్వ నయ్యయో
యుడుఁకువ మాలి యిప్పగిది ♦ నాడఁగఁ జెల్లునె ముద్దుఁగన్నెకున్?. 103

సీ. తెలివమ్మికంటి యి◆ప్పలుకు విన్నంతనే, కడ లేనివేడ్క నీ◆క్కడను వచ్చు
వచ్చి యచ్చెరువుగా ◆ రచ్చి పాఱెడుగిబ్బ, పిండు నొక్కమ్మడిఁ ◆ జెండి వైచు
వైచి పెంగూర్మి చొ◆ప్పడ నెన్నఁగారాని, ప్రేమతో నిన్నిందుఁ ◆ బెండ్లియాడు
నాఁడె నాఁ జెప్పుఁ బైఁడి ◆ యందలంబున నిల్పి, కొని తనపల్లియ ◆ కొనర నరుగు
తే. నరిగి రతనంపుమేటి యు◆ప్పరిగలోనఁ, జెలువు మీఱినగొజ్జెఁగ◆సెజ్జమీఁదఁ
బలుదెఱంగుల వలరాచ◆పనులనిన్ను, మెఱయఁగరఁగించునమ్మి మీ◆మెఱుఁగుఁబోఁడి!.
క. ముద్దులపట్టివి నీకీ, గద్దఱిచందముల మెలఁగఁ ◆ గా రాదుసుమీ
తద్దయుఁ బెద్దలఁ దలఁపక, ముద్దియ! నీకింత డెంద◆మున వెత యున్నే?. 105
ఆ. కొలఁదిలేని వేడు◆కల మును పెంచిన, యంచచిలుకగముల ◆ నలుక మీఱఁ
దొడర నడిచి పాఱఁ ◆ దోలెద విదియేమి, తప్పు సేసె నిపుడు ◆ తలిరుఁబోఁడి!.
తే. అతివ! యెన్నఁడు మామాట◆కడుగు దాఁట, కుందు దానవు నేఁ డేమి◆యొందు దెఱఁగు
పూని మాటికి నుడువంగ ◆ రానికినుక, సేసెదవు నేర మెద్ది మా ◆ చెంతఁ జెపుమ.
క. ఎలనాఁగరొ! నీకోరిక, వలనుగఁ జేకూరె నింత ◆ వల వంత యుఁ దా
నిలుచును మాపైఁ బలుకుము, నలుక కడు న్నిగుడ నెగ్గు ◆ లాడను మింకన్. 108
వ. అనిన విని ముద్దియ తద్దయుం బొరి ద్దూరకుండి యన్నెచ్చెలిపిండునకు వెండియు ని
ట్లనియె. 109

నీల చెలికత్తెలపై నలిగి మాటలాడుట.

ఉ. ముమ్మర మైనబల్వెతల ◆ మున్గుచు నుండెడుదానిమట్టునుం
గ్రమ్మి పడంతులార! కొఱ◆గాములు వేయుఱు సెంచ సాగి నా
రమ్మక చెల్ల! యల్లచిగు◆రాకుఁగటారికడిందిజోదుపూ
వమ్ములబారి కోర్వఁ దర◆మా పెఱమాటలు వేయు నేటికిన్?. 110
క. కడనుండి పెక్కుమాటలు, నుడువంగా వచ్చుఁగాక ◆ నూలొక్కవియొడుపల్
కడగండ్లఁ బడఁగ వచ్చునె?, విడువక యెవ్వారి కయిన ◆ వెలఁదుకలారా!. 111
క. అకటా! బెడిదపువలపుల, సెకలం బడి ప్రేఁగుదానిఁ ◆ జేపట్టఁగ నొ
ల్లక యిటువలె నెంతురె ని, ప్పుకలపయి న్నెయి చల్లు◆పోలిక మీఱన్?. 112
తే. వినుఁడు నామాట లిపుడు మీ◆వీను లలర, సైఁప కుండిన నింతియు ◆ చాలుఁ గాని
యింక నేమియుఁ గొఱగాని◆యొగ్గులాడఁ, బోకుఁడీ మీకు మ్రొక్కెద◆బోటులార!.
ఉ. కూరిమిబోటు లంచు మిము◆గోండగ నచ్చుచు నున్నచో నయో
నేరము లెన్నుచు న్మిగుల ◆ నెవ్వగలం గలఁగించి సారెకుం
గేరెద రింతెకాని మది◆కిం గడు నెమ్మి దలిర్ప నేర్పుతో
గోరినకోర్కి మీఱ సమ◆కూర్పఁగఁ జాలుదురే యొకింతయున్. 114

ఉ. చక్కఁదనంబు జవ్వనము ♦ జాణతనంబు గొనంబుఁ దేజుఁ బెం
పెక్కువయుక్కునున్ సిరియు ♦ నిమ్ముగఁ గల్గి చెలంగుచున్న యా
రక్కసిగొంగపైఁ గడుఁ బి♦రంబుగ నిల్పినడెంద మింకఁ జాఁ
డక్కరి నొక్కనిం గవయు♦ట న్నెఱిఁ గోరునె మాట లేటికిన్? 115

క. మీమాట సేయ దని యిం, కేమియు నుల్లముల నలుక ♦ లిడఁ బోవక మీ
గీములకుఁ బొందు గొబ్బున, వేమాఱును గేలు మొగిచి ♦ వేఁడెద మిమ్మున్. 116

చ. గొనకొని మీయెడన్ నెఱయఁ ♦ గూరిమి డెందములోనికస్త్రి మం
తనమునఁ దెల్ప నేరపులె ♦ తద్దయుఁ జూపితి నింతె యందఱున్
వినియెదు నట్లుగా నిఁకను ♦ వేమఱు నాముని నవ్వుకొంచు నో
యనుఁగుచెలందులార! ఘను ♦ నాఱడిఁ బెట్టకుఁ డమ్మ వేఁడెదన్. 117

వ. అని యిత్తెఱంగున నమ్మెఱుంగుఁబోఁడి బిత్తరించుచుం గ్రొత్తవలవంతలఁ దత్తఱిం
చుచుఁ బుత్తడిదువ్వలువదాలుపుపయి నత్తినబత్తిం జెళ్లికత్తియలమొత్తంబుల నొత్తి
యాడుచు నీడులేనికోర్కుల నువ్విళ్లూరుచుండె నని నిరాబారిసింగంబులకుం గత
యొఱింగించుజడదారి వినిపించిన వారలతని నవ్వలికతయుఁ దెలుపు మని వేఁడిన.

మ. మలసూ డగ్గి జముండు రక్కసుఁడు నీ♦ర్త్రైతాల్పురా గాడ్పు జ
క్కులఱేండ్లు న్విసదారితాలుపును బ♦ల్కుంబోటిగేస్తుండుఁ బు
ల్గులరాడాల్దొరయు న్మొద ల్గలుగు వే♦ల్పు ల్గొల్వ నవ్వెండిగు
బ్బలిపై నుండి జగంబు లేలుబలువే♦ల్పా! గట్టువిల్దాలుపా!. 119

తే. కడలివొన పాఁపవారియుఁ ♦ బుడమితేరు, గట్టువిల్లును దొలిపల్కు ♦ గమిగుఱాలుఁ
బులుఁగుడాల్వేల్పుములికియుఁ ♦ బూనికడిమి, మెఱయఁ దిగప్రోల్లఁగూల్చిన ♦ మేటి వేల్ప!

మాలిని. కదలనిబలుతేరున్ ♦ గాడుపున్ మేయుపేరుం
గుదురగుతలయేఱుం ♦ గొండపై మేల్బిడారుం
గొదుకక పలుమాఱుం ♦ గోరికల్ గూర్చుతీరుం
బొదలెడిమెయిసోరుం ♦ బూని యొప్పారుమేటీ! 121

గద్యము. ఇది శ్రీమదుమారమణకరుణాకటాక్షనిరీక్షణసంలబ్ధసరసకవితాసామ్రాజ్యధురం
ధర ఘనయశోబంధుర కౌండిన్యసగోత్రపవిత్ర కూచిమంచిగంగనామాత్యపుత్త్ర
బుధజనవిధేయ తిమ్మయనామధేయప్రణీతం బైననీలాసుందరీపరిణయం బను నచ్చ
తెనుఁగుం బ్రబంధంబునందుఁ ద్వితీయాశ్వాసము.

శ్రీ ర స్తు.

నీ లా సుం ద రీ ప రి ణ య ము.

తృ తీ యా శ్వా స ము.

క. సిరిపెనిమిటియుం బలుకుల, గరితమగఁడుఁ బొగడ మెచ్చు ♦ గాంచినగట్టుం
దొరముద్దుఁబట్టిడెందపు, విరిదమ్మికొలంకుఁ దేఁటి ! ♦ వేల్పులమేటీ!.

వ. విను మన్నారాబారిరాబాదులకుం గత యెఱిఁగించుజడదారి యిట్లని చెప్పందొడంగె
నట్లు గొల్లరాకన్నియ వన్నియ దఱిఁగి యెన్నరానివగలం బొగులు చున్నంత. 2

సాయంకాలవర్ణనము.

తే. బొమ్మయనుపేరియగసాలె♦పూఁటచెలిని, గోరి యలరించుటకుఁజద♦ల్గుదుటఁగాఁచి
నీటుమించినమేటివ♦న్నియపసిండి, పూదియనఁగుఱింకుఁగపిలిలోఁ♦బ్రొద్దువ్రాలె. 3

తే. రేవెలందుకఁ బెండ్లాడ ♦ రిక్కరాయఁ, డేఁగుదేఁగలఁడని వేల్పు♦టిగురుఁబోండ్ల
గములు గట్టినక్రొత్తచెం♦గలువకోక, గము లనఁగసంజకెంజాయ ♦ లమరె మింట. 4

క. బలితంపుసంజకెంజా, యలు నిద్దపుమావిచిగురు ♦ లని చేరి తమిం
గలయంగాఁ బర్వినకో, యిలమూఁక లనంగఁ గడర ♦ నిరులు దనర్చెన్. 5

క. మరుఁడు దెరువరుల నెల్ల, న్వైరపునఁ దీర్పంగఁ గోరి ♦ విరివిగఁ గటిదే
వరయడుగున నిడుమల్లియ, విరు లనఁగా రిక్క లెసఁగె ♦ వేలుపుఁద్రోవన్. 6

క. తామరలు ముడిఁగె జక్కవ, చామలకు న్వెతలు పర్వెఁ ♦ జక్కఁగఁ బడుపుం
గోమలులకు బోజుఁగులకును, సేమం బొనగూడె నపుడు ♦ చెప్పఁగ నరుదై. 7

చంద్రికావర్ణనము.

తే. తనర మగమానికపువాలు ♦ డాల్పుజోదు, వేడుకలు మీఱ నాడుమే♦ల్మేడమీఁద
గొనబుమీఱెడునపరంజి♦కుండ యనఁగఁ, దూర్పుగుబ్బలిపైఁ దోఁచెఁ♦దొగలఱేఁడు.

క. మినుఁగొలఁకునఁ బూచినచ, క్కనిచెందొవ యనఁగఁ దనరెఁ ♦ గలువలదొరలోఁ
గన నయ్యెఁ గప్పు మది క, త్తినవేడుక నుండుగండుఁ ♦ దేఁటి యనంగన్. 9

వ. అంతఁ గొంతంత యింత లేక జగం బంతయు నిండి పిండి చల్లినతెఱంగునఁ బొంగా
రుచుఁ దెఱపి లేక తఱపివెన్నెలలు గాయఁ దొడంగినం గడంగి నింగిముట్టిన సంతసంపు

టగ్గలికల పగ్గజించి యొక్కమ్మడిఁ బొక్కమ గ్రక్కన మెక్కి యా మెక్కి యక్క జంపుమక్కువలం జొక్కి చిక్కక చక్కెరవిలుదాల్పుబవరంబులం దవిలి చెన్నారు వెన్నెలపులుఁగులమొత్తంబులును వెన్నెలపులుఁగులమొత్తంబులబిత్తరంపుంబనులకు మెత్తఁబడి క్రొత్తవగఁ దత్తఱించుచుం దమతమ వేడ్కకత్తెల నత్తుకొని పూవుటెత్తుం వ్రేటులాడుచు విచ్చలవిడిం దిరుగుబోజుంగులును బోజుంగుల నొక్కెడనుం బనిచి పగలం దగిలి మగల నెదిరించి కొంచక మంచిగంధంబు లలఁది వలిపంపుఁదెలివలువలు ముసుంగు లిడి దొసంగు లతి వెసం గదలి యిక్కలకుం దాఱుచెడిపజవరాండ్రం గని తమజవరాండ్ర నెవలం దలంచి యొల్లన నల్లంబులు దల్లడిల్ల నుస్సు రని సొమ్మసిలం బాఱు తెఱవరులును దెఱవరుల గెలువం దరలుమరునకుం దఱి యనుకమ్మరీఁడు వెరవునం జేసి యొనిచినకఱుటమ్ములగుంపులసొంపునం బెంపారుకలువక్రొవ్విరులును గలువక్రొవ్విరులపయి ముసరి కొసరి తీఁగపసగలపూఁదేనె లాని పెల్లుగం ద్రుళ్లు గండుఁదుమ్మెదలును గండుఁదుమ్మెదలరొదలు చెవుల నాట బీఁటలగు డెందంబులతోడ గాటంపుమరునాటలకుఁ దివురుకొమరుం బాయంపుం దుటారికత్తియలును తుటారికత్తియలసెబ్బెంపుగబ్బిగుబ్బల కెన యనం దగ సొంపు గలిగి వెత లొనర్చుజక్కవపెంటికూటువలును జక్కవపెంటికూటువలపాటు గనుంగొని వెఱచి పొలయలుకలు మఱచి పఱచి మగల నిఱియం గౌఁగిలించికొను ముగుదపూఁబోఁడులును ముగుదపూఁబోఁడుల నిద్దంపుముద్దుమొగంబులకు దొరగానిసిగ్గునంబోలె ముసుంగఁ బాఱిన నెత్తమ్ములును నెత్తమ్ములకొలంకులం దలంకక దుంపదూండ్లు మెసవి విసువక కూఁత లిడుకొదమరాయంచబారులునుం గలిగి పుడమి యొల్ల మొల్లం బగు చల్లదనంబున నుల్లసిల్లుచుండె నప్పుడాగొల్లరాకన్నియ యొన్నరానివలవంతలఁ బొరలు చుండె నట్టియెడ. 10

నీలను మన్మథుఁ డేఁచుట.

క. ఇరువంకలఁ దన్నుఁ బొదవి, గొరవంకలుఁ దుమ్మెదలును ◆ గోయిలలుం జ
క్కరచిలుకలుఁ బురిపులుఁగులుఁ, గొరగొర రామరుఁడు వెడలెఁ◆గొమ్మఁ గలంపన్. 11

వ. అట్లు వెడలి. 12

మ. కడిమిం జిల్కపిసాళిజక్కి నిదు రె◆క్కం జివ్వనం దోలి బ
ల్విడవింట న్ననువాఁడిపూములుకు లో◆లిం గూర్చి బిట్టార్చి, నె
వ్వడిఁ జేకొల్దిగఁ దీసి డాసి మరుఁ డ◆వ్వాల్గంటిచన్దోయి నె
న్నడుచక్కిన్ గుఱిచేసి యొసె నదరం◆టం గాఁడి మై సోలఁగన్. 13

చ. తలిరుజిరావజీరుబలు◆దాడికి నోడి కడంక దక్కి య
క్కలుకుమిటారి డెందమునఁ ◆ గొందల మందుచు నప్పు డెంతయున్
వలపులవెచ్చ హెచ్చఁ జెలు◆వం బగు నెమ్మెయిఁ గాసిల సోలుచున్
గళవళపాటుతోఁ జెలిమి◆కత్తెల దూఱుచు నుండె వెండియున్. 14

సీ. తులువరాచిలుకమూఁక♦కలహాళాహుళులకుఁ, బాఁపమేపుడుఁబుల్గు♦బారురొదను
జమిలిముక్కాలిపి♦సాళిబల్ మ్రోఁతకుఁ, గొదమకోయిలచాలు♦గోలగోలలకు
గద్దఱిగోరవంక♦గములచప్పుడులకుఁ, బోగరుటంచలపల్కు ♦ వెగటులకును
వలిసాలి గాడ్పుబో♦దల హెచ్చరికలకుఁ, జలివెల్గుచుదుటువె♦న్నెలల సెగకుఁ
తే. దొడరి బడిబడి వెడవింటఁ♦గుడియెడమల, నడరివడి నేయుఁకతి వేల్పుఁ♦గొడుకుదుడుకు
టంపజడివానసోనల ♦ ముల జడికిని, మిగుల నెద నొడి యాడు న♦మ్మించుఁబోఁడి.

మన్మథ దూషణము.

తే. అలరువిలుకాఁడ! బలుసిరి♦గలిగినట్టి, దొరకొడుక వంచుఁ బొగరునఁ♦ద్రుళ్లకొనుచుఁ
దెలఁ గెఱుంగక ముగుదలఁ♦దెరువరులను, బూని యేతువె నీపూన్కి♦బుగ్గి గాను.
క. పొరపొచ్చెంబునఁ బలుమఱు, విరిఁబోఁడుల నెల్ల మిగుల ♦ వెతవెట్టుదు నీ
దొరతనము ద్రుంగి పోవను, మరుఁడా! నీచేతివిల్లు ♦ మంటం గలయన్. 17
చ. తలఁపఁగ ముజ్జగంబులకుఁ ♦ దల్లియుఁ దండ్రియు నైనలచ్చికిం
బులుఁగుహుమావజీరునకుఁ ♦ బుట్టినదిట్టవు నీవు నెల్లరుం
గలయఁగఁ దోడఁబుట్టువులుఁ♦ గారె? యయో! నెన రింత లేక లేఁ
జిలుకలకొల్కులం గలఁపఁ ♦ జెల్లునె పెల్లుగఁ బచ్చవిల్తుఁడా!. 18
ఉ. కన్నులవింటివాఁడ! తిగ♦కన్నులదేవరతోడఁ బోరి ము
న్నున్నము నొంది మేఁ దొఱఁగు♦పట్టున నెక్కడ డాఁగి పోయె నీ
మన్నెతికంబు నేఁడు కొఱ ♦ మాలినకోయిలదిల్కు మూఁకలం
బన్నుగఁ గూడి చేడియల ♦ బాములఁ బెట్టెదు పోటుబంటనై. 19

చంద్ర దూషణము.

చ. బలితపుటామునం దమియుఁ ♦ బర్వఁగఁ గైకొని యొజ్జముద్దియం
గలసినదోసకారి వని♦కాదె నిను గని తమ్మికొమ్మ ని
చ్చలుఁ దలవంచుమండు? నది♦చాలదొ యాఱడి నీవు నెంతయుం
జలువల ఱేఁడ! నీసవురు ♦ సన్నము గా నిఁక నిందు రాకుమీ. 20
ఆ. కొంకు లేనివెతలఁ ♦ గుందెడిముగుదల, డంకతనము మీఱ ♦ జంకు లేక
బింకమునఁ గలంచె ♦ దింకఁ నెన్నఁడు నీవు, వంక గల్గదోటు ♦ జింకతాల్ప!. 21
తే. కటకటా! మున్ను ముక్కంటి♦కంటిమంట, చేత బూదైన మరునకుఁ ♦ జెల్లుఁగాని
తడవు మనియెద ననుకోర్కి ♦ నడరునీకు, జాడయే చేడియల నేఁచ ♦ జందమామ!.

వసంతాదులదూషణము.

క. చెలువు గలవాఁడ వంచును, జెలువల నలయింప నీకుఁ ♦ జెల్ల దయో నీ
చెలు వెల్లఁ జెట్లపాలుగ, నలరుజిరాజోదుతోడ! ♦ యామని ఱేఁడా!. 23

5

క. జత లేనిపూవు గల్గుట, కతివలపైఁ బెల్లు రేఁగి ♦ యలజడి మీఱ
న్వెత పెట్టుదువే యిఁక నీ, బ్రతుకు బయ ల్గాను నాలి ♦ పయ్యరకుట్టా! 24

తే. మున్ను కొన్నాళ్లు పలుగాకి ♦ మూఁకలోనఁ, గలసి మెలఁగిన తెఱఁ గెల్లఁ ♦ గానిపింపఁ
జేడియలమీఁద గ్రుడ్లెఱ్ఱ ♦ సేయరాదు, కోయిలా! యింక నీయిల్లు ♦ కూలిపోను.

క. నేటుకొని పండ్లు గొఱుకుచుఁ, జీటికిమాటికిని గసరు ♦ చిలుకం జిలుకా!
బోటుల నలయించెదు, నీ, గోటాపన యెన్నఁ డింక ♦ గూఁటం బడునో. 26

తే. తలిరుఁబోఁడుల డెందము ♦ ల్దల్లడిల్లఁ, గూఁక లిడుకొంచు నెంతయుఁ ♦ గొఱఁత లేక
యాగడంబునఁ బురివిచ్చి ♦ యాడెదేమి, యక్కటా! నెమ్మి! నీయాట ♦ యాడవిఁ గలయు.

క. నెమ్మదిఁ బలుకులు మొరయుచుఁ, గమ్మనిపూఁదేనె లాని ♦ కడుఁ గ్రొవ్వి యహో
గొమ్ములఁ గలఁపగఁ జూచెదు, తుమ్మెద! నీత్రుళ్లు పెద్ద ♦ తుప్పలఁ బట్టన్. 28

తే. తవిలి పలుమఱుఁ జెవులు చీఁ ♦ దఱఁ గొనంగ, బిట్టు మొరసెదు వసతాగ్రి ♦ నట్టు లిట్టి
గట్టివాజాడ లెట్టుగాఁ ♦ బట్టువడియె, బెట్టుగా నిన్ను వెసఁ జెఱఁ ♦ బెట్టి యిడను.

వ. అని మఱియు మఱియుఁ బరికించి చెఱకువిలుకానికఱకుచుఱుకుటలరుములికి మొత్తం
బులకు నంతకంతకు నగ్గలం బగువలవంతసెకలఁ గ్రాఁగి వేఁగి సైఁప రాకున్న డిల్లపడి
మెల్లన సొమ్మసిల్లిన. 30

చెలికత్తెలు నీలకు శైత్యోపచారంబులు సేయుట.

క. చెలు లెల్లఁ దల్లడిల్లుచు, వలగొని దరి నిలిచి యకట ♦ వలవంతసెకల్
బలు వయ్యెఁ దలిరుఁబోఁడికి, వలిపను లిఁక సరగఁ జేయ ♦ వలెనని మఱియున్.

ఆ. కప్ర మూఁది మంచి ♦ గందంబు మెత్తి పన్నీరు చిలికి తూండ్లు ♦ నించి వలపు
గ్రమ్ముపూలవిసన ♦ కఱ్ఱచే వీచుచుఁ, జివురుసెజ్జమీఁదఁ ♦ జేర్చి మఱియు. 32

తే. ఎన్నరానట్టిచలిపను ♦ లెన్నియేనిఁ, జేయ .మే లందులను లేక ♦ సేఁగిఁ బొందు
చన్నకన్నియ మెల్లన ♦ నున్నరనుచుఁ, బొరలి యిట్లని పలికె న ♦ బ్బురము మీఱ.

సీ. నిద్దంపుఁబాన్పుపై ♦ నిప్పులతునియలు, నింపఁ జెల్లునె మీకు ♦ నెలఁతలార!
యెడనెడ విసము గ్ర ♦ క్కెడుపాములను నొడఁ, గూర్పఁ జెల్లునె మీకుఁ ♦ గొమ్మలార!
కళవెళ నుడుకుచ ♦ క్కనినూనియల్ మీఁదఁ, జిల్కఁ జెల్లునె మీకుఁ ♦ జెలియలార!
మేనఁ బొక్కులు పొక్క ♦ మెదియించి సున్నంబు, మెత్తఁ జెల్లునె మీకు ♦ మెలఁతలార!

తే. కటకటా! నేఁడు పగ దీఱ ♦ నిలువులు గలఁప, వలయు నే యంచుఁ బలుమఱుఁ ♦ గలవరించు
నలరులును దూండ్లుఁ బన్నీరు ♦ వలపు గలుగు, చలువసిరిగందమును గాంచి ♦ కలువకంటి.

ఆ. చానలార! యిపుడు ♦ జంటారుమేనులు, దాల్చి మిగుల సెగలఁ ♦ దరల నెండ
గాయు సాగ నేమి ♦ గాముల తోఁ డని, చెలువ మిగుల నలుకఁ ♦ దలఁకి పలుకు.

నెలఁతలు మన్మథపూజ సేయుట.

ఆ. అట్లు గళవళించు ♦ నతివను గనుఁగొని, యనుఁగుఁజెలులు వెఱచి ♦ యహహ! వలపుఁ
గాఁక బలిత మయ్యెఁ ♦ గ్రాల్గంటి కిఁక మఱిఁ, గొలువ కున్న మేలు ♦ గూడ దనుచు.

సీ. సుమగ్రొత్తసిరిగంద ♦ మునఁ దిన్నె యొనరించి, చెలువుగొజ్జెఁగనీటఁ ♦ గలయఁ జలికి
పలువన్నె లలరఁగ ♦ ప్రపుముగ్గులను బెట్టి, పసమించు చెఱకుఁగం ♦ బములు నిలిపి
పరువంపు మల్లె ♦ క్రొవ్విరులపందిరి వ్రేసి, తలుకుగేదఁగి రేకు ♦ దళ్లు గట్టి
తొగలఁ జెంగల్వలఁ ♦ దోరణంబులు గట్టి, మేలుముత్యాలజా ♦ లీలనుంచి

తే. తమ్మిపూమిద్దెద్దెపైఁ ♦ గమ్మవిల్తు, నిమ్ముగా నిల్పి యొమ్మెను ♦ గొమ్మలెల్లఁ
గ్రమ్ముకొని పెక్కులాగుల ♦ దొమ్మిగూడి, పూజ లొనరించి యిట్లని ♦ పొఁగడి రపుడు.

తే. మ్రొక్కెదము నీకుఁ జక్కెర ♦ లుక్కెఱలుసు, మెక్కు నిక్కుచు మిక్కిలి ♦ చొక్కు తొగయ
ముక్కుబలవక్కి జక్కిపై ♦ నెక్కి జగము, లుక్కుమెఱయంగ గెలుచుచు ♦ నుండుజోద!.

లయ. తుమ్మెదలు నారివలి ♦ తెమ్మెరలుఁ గోయిలల, దిమ్ములును జిల్కలును ♦ నెమ్మిగములున్నా
టమ్ముగఁ బోరింబోరి ♦ గ్రమ్ముకొని గొల్వఁ జెలు, వమ్మున బయ ల్వెడలి ♦ కమ్మనగువింటం
దమ్మివిరిముల్కి బెడి ♦ దమ్ముగ నమర్చి వడిఁ, జిమ్మి కడిమి న్మగల ♦ నిమ్ముగనుఁ గొమ్మల్
గ్రమ్మి కరఁగించుచు హ ♦ గొమ్మలను గూర్చునిను, నిమ్మదిని గొల్తుము తి ♦ రమ్మయిన భక్తిన్.

క. వలరాయఁడ! నీ బెడిదపు, టలరుందూపులకు వెఱతు ♦ రఁట నల్వయుఁ గ్రొ
న్నెలతాల్పును నీకఁ బెఱవా, రలఁ గలఁచుట యేమి యబ్బు ♦ రం బరయంగన్.

క. గోలపయి న్వాలారుం, గోలలఁ జరఁగించి మరులు ♦ గొల్పుచు మిగులం
దూలించుట కిఁకఁ దాళం, జాలము నీయాన యో మొ ♦ సలిడాల్వేల్పా!. 41

క. అని యనుఁగు లెల్ల నిత్తెఱఁ, గున వెడవిల్కాని వేఁడు ♦ కొన నపుడు డాక్రొ
న్ననఁబోఁడి కొంత డెందం, బున వెత చల్లారఁ దాల్మి ♦ పొరయుచు నుండెన్.

వ. అంత. 43

ప్రభాతవర్ణనము.

చ. పులుఁగులు గూసె జక్కవలు ♦ పొందుగ డాసె బొజుంగుమూఁకసుం
బొలుపులు వాసె రిక్కగమి ♦ పోఁడిమి మాసెఁ బిసాళితుమ్మెదల్
గొలఁకుల మ్రోసెఁ జీఁకటుల ♦ గొబ్బున మాసె హరుండు తుంటవిల్
బలువడి నెక్కుఁ దీసెఁ దొగ ♦ పైదలియుం గను మూసె నెంతయున్. 44

ఆ. ఇరులగొంగ తమ్మి ♦ విరిఁబోఁడివగకాఁడు, చదలుమానికంబు ♦ జగముకన్ను
వేఁడివేలుపినము ♦ వేఁటాడుపోటరి, ప్రొద్దు తూర్పువలను ♦ బొడమె నపుడు.

తే. తెల్లవాఱుట గన్గొని ♦ యెల్లవారు, గొల్లవారింట వేడ్క గ ♦ న్గొనఁగ వలయు
నంచు మేల్కాంచి తఱిచెయ్వు ♦ లన్ని దీర్చి, గీము లలరించుకొనిరి కో ♦ ర్కియుఁ జెలంగ,

గొల్లదొర తనపట్టుల నలంకరింప నియోగించుట.

ఆ. అపుడు గొల్లనాయఁ ♦ డంబంబుగాఁ దన, పట్టు లలరఁజేయు ♦ పట్టుగాను
నేర్పు గల్గువారి ♦ నేర్పరించినఁ జాల, నెలమితోడ వార ♦ లెల్ల గడఁగి. 47

సీ. తెలిముత్తెపుఁబంది ♦ రుల నెల్లెడల నిల్పి, వలు వొప్పఁ దోగదోర ♦ ణములు గట్టి
ముంగిళ్లఁ గపురంపు ♦ మ్రుగ్గు లిమ్ముగఁ బెట్టి, తనరుగోడలను జి ♦ త్తరువు దద్ది
పసిఁడితిన్నియల సొం ♦ పెసఁగఁ గస్తురి యల్కి, క్రొంతలఁ బన్నీరు ♦ గలయఁ జల్లి
పట్టుఁబుట్టముల మే ♦ ల్కట్టు లమర్చి తీ, వని బయళులను గొ ♦ ల్లెనలు పన్ని

తే. మఱియు దరి లేనిసొగసు తే ♦ మఱక చేసి, పలుదెఱంగుల వాయిద ♦ మ్ములు సెలంగ
నిగుడుఁబోఁడులు మగవాండ్రు ♦ నీకులేక యరిదిసింగారములు పూని ♦ యలరిరంత

కుంభకునిపురికి గొల్లలు వచ్చుట.

సీ. కిఱ్ఱుచెప్పులు గొప్ప ♦ గీఱునామంబులు, మొలచెక్కుకత్తులు ♦ నిలువుసిగలు
కుడిముక్కుఁగ్రమ్ములు ♦ గురిపెందపేరులు, పిల్లఁగ్రోవులు మేటి ♦ వల్లెత్రాళ్లు
లోరుగట్టుపంచెలు ♦ బెరసుఁబచ్చడములు, గార్కొన్నలోవంక ♦ కఱియొడళ్లు
గుండప్రోఁగులు చిప్ప ♦ గొడ్డండ్లు సెలగోల, లొప్పారుపలువంక ♦ యుంగరములు

తే. గలిగి గాటంబుగా నెల్ల ♦ కడలనుండి, పెల్లు మీఱఁగ గిబ్బల ♦ పీఁచ మడఁచి
కోర్కు లిగురొత్తఁ గన్నెఁ జే ♦ కొనెదమంచు, మొల్లముగఁ జేరిరచటికి ♦ గొల్ల లెల్ల.

వ. అట్లు చేరినవారి కెల్ల గొల్లదొర యుల్లంబులు దనియ నోగిరంబులు వేగిరంబునం బెట్టించి వీడెంబులు గంధంబులుఁ గోకలుం దొడవులు నిడి విడిదిపట్టుల నునిచె నంతకుమున్న పనిదినమానిసివలన నత్తెఱం గంతయు విని నందుండు యశోదయుఁ దాటిసిడంబుజోదును బుత్తడిదువ్వలువదాల్పును బయనం బయి కదలి ప్రోల్కడ చక్కి న్వచ్చుచుండి రయ్యెడ.

నందాదులు కృష్ణునితో వచ్చుట.

తే. పేటఁ గల్గినసాఁడెంపు ♦ బోటు లెల్లఁ, గూటువలు గూడి జన్నంపుఁ ♦ గూటిదొరల
మాటకయి మేను పూనిన ♦ మేటివేల్పుఁ, దేటగాఁ జూచుకోర్కి న ♦ చ్చోటఁ జేరి.

సీ. వీఁడెపో యేప్రొద్దు ♦ వ్రేపల్లెలో గొల్ల, మగువల వలపించు ♦ సొగసుకాఁడు
వీఁడెపో చెలరేఁగి ♦ విసపుఁబా లిడుటాఁగ రక్కసిఁ దునిమిన ♦ యుక్కుఁదునియ
వీఁడెపో నందుని ♦ విరిఁబోఁడిముందర, మొనసి చిందులుత్రొక్కు ♦ ముద్దులాఁడు
వీఁడెపో బండితో ♦ ర్వేలుపు నుంకించి, పిండిగాఁ దన్నిన ♦ నండిజోదు

తే. వీఁడెపో వ్రేలగీముల ♦ వెన్నజున్ను, గములఁ గొల్లగ మెక్కిన ♦ గండిదొంగ
యనుచు నుడువుచుఁ దెలిముత్తి ♦ యంపుసేసఁ, బ్రాలుచల్లిరి వేడుక ♦ ల్బయలుపడఁగ.

తే. అపుడు కుంభకుఁ డెదురుగా♦నరుగుదెంచి, యక్కకును బావకును మ్రొక్కి♦తక్కువారి
గౌఁగిటను గూర్చి వేడుక♦ లగ్గలుకొనఁగఁ, దనమనికిపట్టునకుఁ దోడు♦కొనుచు నేఁగె.
క. అందఱకును భోనమ్ములు, గంధమ్ములుఁ దమ్ములములుఁ♦గడువడి నిడి తా
నందంబుగ డెందంబున, ముం దెన్నఁడు లేనియొలమి♦ మురియుచు నుండెన్. 54

కృష్ణునిరాక నెఱిఁగి యాఁబోతులు విజృంభించుట.

సీ. ఆరేయి కల్లరి♦ యాలపోతులు పైఁడి, వలువదాల్పచటికి♦ వచ్చి చెఱిఁగి
కినుకతో రెచ్చి దొ♦డ్డిని గల్గుచూడ్పఁడి, మొదవుల లేఁగలఁ♦బొదివి చాలఁ
గొమ్ములఁ గ్రుమ్మి లేఁ♦గోడెల నెడ్లను, దఱుపుల నెత్తురు♦ నెఱయఁ బొడిచి
గోడలు గోరాడి♦ కోవెలల్ నగ్గాడి, పందిళ్లు పడఁద్రోచి♦ బండ్లు విఱిచి.
తే. తలుపులు పగిల్చి గుడిసెలు♦ దర్లఁ గూల్చి, గొల్లవాడల నెల్ల గ♦గ్గోలు పుట్ట
నాఁడువాండ్రను గుఱ్ఱల♦ నంతనుండిఁ, గడఁగి తఱుముచు నెనలేని♦కడిమిఁ జూపె.
వ. అంతఁ దెల్లవాఱుటయు నయ్యాలుఱేఁ డెల్లగొల్లకొమరులఁ బిలిపించి తనముద్దుఁబట్టిని దద్దయు సింగారించి తెచ్చి ముందర నునిచి యిందఱు విన నిట్లనియె. 56

కోడెలఁ బట్టువానికి నీల నిచ్చెద నని గొల్లలతోఁ గుంభకుఁడు చెప్పుట.

ఆ. గొల్లలార! చెడుగుఁ♦గోడెలఁ గంటిరె?, జగము లెల్ల మ్రింగఁ♦ జాలుకడిమి
నెసఁగుచున్న వెన్న♦ నివి బొబ్బమెకములో, పులులొ యడవియేనుఁ♦గులొ నిజంబు.
ఆ. వీనివలనఁ జాల♦ వెతఁ గుందితిమి నేల, ఱేఁడు కినుక చేసి♦ వేఁడి నూపె
నింకఁ బెక్కుమాట♦ లేటికి వినుఁ డిదె, నిక్క మైనదిట్టు♦లొక్కపలుకు. 58
క. బలిమి దలిర్పఁగ నీగి,బ్బల బట్టఁగఁజాలు నేరు♦పరి కిపు డిత్తుం
జెలువములప్రోక యగునీ, తలిరాకుంబోఁడి నెమ్మి♦ దలుకొత్తంగన్. 59
క. అనిన విని గొల్లకొమరులు, ననఁబోఁడులమిన్నఁ గైకొ♦నఁగ వలపినబు
ల్పును గోడెల గెలువఁగ నో, పనిజడుపును గల్గి కాడు♦ పడి యుండి రొగిన్.

ఘోషవంతుఁడు కోడెలచేఁ జిమ్మఁబడి సొమ్మసిలుట.

వ. ఆయెడ ఘోషవంతుం డనునొక్క గొల్లకొమరుండు.
క. గిబ్బల గెల్చుట యిది యొక, యబ్బురమా! యనుచు బింక♦ మాడుచు నపుడే
గొబ్బున లేచి బుజంబులు, దబ్బునఁ జఱచుకొని బల్లి♦దపుదిట మెసఁగన్. 62
తే. తోడరి యమ్మేటి యాలపో♦తులను డాసి, పట్టుకొనఁ బోవుటయు నవి♦ బిట్టు గినిసి
కన్నులను నిప్పు లొలుకంగఁ♦గడఁగి వానిఁ, బొదివె నన్నియుఁ జూపఱు♦బెదరి పఱవ.
క. అటువలెఁ బొదివినఁ గనుఁగొని, దిట మింతయు విడక యతఁడు♦దిటుగఁ గడుఘం

దటికిఁ జని యొక్కపోతును, దటుకునఁ బిడికిటను బొడిచెఁ ♦ దలనడుచక్కన్. 64

క. పొడిచిన నన్నియు నొక్క, మ్మడిఁ గడిమి దలిర్ప నతని♦మార్కొని కినుక
న్నిడుదమొనవాఁడికొమ్ములఁ, బుడమిం బడ వైచి పొడిచి♦పొరిఁబొరి మట్టెన్. 65

ఆ. మట్టి మిగుల నలుక ♦ రెట్టింప నవ్వృషభముగాఁ, జిష్ణుటయును దూలి ♦ సొమ్మసిల్లి
పడియె నతిఁడు గిబ్బ♦పసు వంత గొల్లలు, పైకి నుఱికి కడిమి ♦ బలిమి రాయు 66

ఉ. కొంపఱఁ బూని కొమ్ములను ♦ గుప్పుచుఁ గొంపఱ మ్రగ్గఁ ద్రొక్కుచుం
గొందఱఁ బెందొడల్ విఱిగి ♦ కో యని యార్వఁగఁ గూలఁ దన్నుచుం
గొందఱ సేపుతోఁ దఱిమి ♦ గుట్టలమెట్టలపాలొనర్చుచుం
జిందఱవంద యై పఱవఁ ♦ జేయుచు గాటపులావుఁ జూపుచున్. 67

కృష్ణుఁడు బలరామునితోఁ నక్కోడెలకతఁ దెల్పుట.

క. అప్పగిదిఁ బఱమవారలఁ, దప్పక చూచుచును మోముఁ♦దమ్మిని జిఱున
వ్వొప్పార నపుడు వెన్నుఁడు, కప్పంబుట్టంబువానిఁ ♦ గని యిట్లనియెన్. 68

తే. ఆలపోతులు గా విని ♦ కాలనేమి, కొడుకు లేడ్వురుఁ దనచేత♦మడిసి తొంటి
సూడుఁ దీర్పఁగఁ బూని యి♦చ్చోటఁ బుట్టి, రిపుడు వీరి నడంచెద♦ నేపునూపి.

క. పగతుర నడఁచుటయుఁ బంధుగులం గాపాడుటయును ♦ దొరం బరయం
దిగకంటికైన నిది కదుఁ, దగిలినమే ల్గాదె యిపు డే♦దం బరికింపన్?. 70

కృష్ణుఁడు కోడెలఁ బైకొని చంపుట.

క. అని పలికి వాని కెదురుగఁ, జనియె నపుడ వేలుపులును ♦ జడదారులు నిం
గి నిలిచి కనుఁగొనుచుండం, దన కెంతయు మేలుఁగోరి ♦ తద్దయుఁ బొగడన్. 71

క. చని యటఁ బసరపురక్కసు, లను బయికొని దోసకారు♦లారా! కదుఁగ్రొ
వ్వునఁ గలఁచితి రిన్నాళ్లును, బనివడి జగమెల్ల నింకఁ ♦ బఱవక నిలుఁడీ. 72

క. కల్లరు లై పెల్లొదవఁగఁ, బొల్లఁగఁ గొల్లలను బొఱఁ ♦ బొడుచుట గా డిం
కొల్లతెఱంగుల మిమ్ముం, జెల్లించెద వేల్పుగములు ♦ చెలఁగుచు నుండన్. 73

వ. అని యదలించి పలికిన నులికి యలుక రెట్టింప నద్దబ్బఱగిబ్బరక్కసు లేడ్వురునుం దొంటిరొంటమి మేటిపెనంకువం జెంగున నెగసి యుక్కున నొక్కుమ్మడి నతనిం దాఁకిన నబ్బలుమగండు గండుమీఱి తేగున్నయేనుఁగులపయి దాఁటుసింగంబుతెఱంగునం గదిసి యఱచేత మోరలు చఱచియుం దఱిమి యురవడిఁ గొమ్ములమొదల నులిమియుఁ దొడలు విఱచియు నడుము లవియం బిడికిళ్లం బొడిచియు వీఁపులుమూఁపురంబులు నడచియుఁ నెత్తురులు జొత్తిల్లం జేసియు మఱియుం బెక్కులాగుల నొప్పించియుఁ జూపఱచూడ్కికి వేడ్కగాఁ గొంతదడవు గడపె నంత. 74

క. పిడుగున కెన యనఁ దగుతన, పిడికిట నొకొక్కదాని ♦ బెడిదంబుగ నె

న్నడి నెత్తు లవియఁ బొడిచిన, వడి నొక్కొక్కటియు నేల ♦ వ్రాలెం గోడెల్. 75
తే. అట్టులొక్కొక్కపోటున ♦ నాలపోతు, లన్నియును వాత ముక్కునఁ ♦ గన్నుఁగవల
నెత్తురులు గాఱ నీలిగి ♦ నేలఁ బడిన, నల్లవారలు వెఱఁగంది ♦ రుల్లములను. 76

దేవాదులు మెచ్చి తత్సూచనల నెఱపుట.

సీ. అత్తఱి వేలుపు ♦ లాకసంబున నుండి, వెన్నునిపయిఁ జాల ♦ విరులవాన
గురియింప నచ్చర ♦ ల్గోము రొప్ప నాడిరి, గొల్లతొం డ్లందఱు ♦ నల్లనిలిరి
నందుండు గొమరునిఁ ♦ బొందుగాఁ గౌఁగిట, జేనఁచి తద్దయునుదీ ♦ వనలొసంగెఁ
గుంభకుండును దన ♦ కోరిక యీడేఱె, నని చూచి సంతసం ♦ బునఁ జెలంగె
తే. నీలయును జాల వ్రేతల ♦ మేలువాఁడు, తనకు మగఁడయ్యె ననుచు డెం ♦ దమున నుబ్బె
మఱియుఁ జూపఱు లెల్ల వే ♦ ముఱును మెచ్చి, పొగడుచుండిరి వెన్నుని ♦ మగతనంబు. 77

నీలకుఁ గృష్ణునకుఁ బెండ్లి పరిల్లుట.

ఆ. అంత గొల్లపెద్ద ♦ లందఱు నీలకు, వెన్నునకును బెండ్లి ♦ వెస నొనర్ప
వలయు నంచుఁ బూని ♦ వల నొప్ప మూరుత, మొజ్జబాఁపనయ్య ♦ నొయ్య నడిగి. 78
ఆ. కాళ్ల గోళ్లు దీసి ♦ కన్నియకును బెండ్లి, కొమరునకును దలలఁ ♦ జమురు రాచి
నలుఁగు లిడఁగఁ జేసి ♦ నలువొప్ప నయిరేని, నీరువోసి రపుడు ♦ పేరఁటాండ్రు.
క. తొగనూడు గ్రుంకె దట్టం, బుగఁ జీఁకటు లొనవె రిక్క ♦ పొంత్తము వొడమెన్
లగనమును జూసె నియ్యెడఁ, దగఁ బెద్దలు నైదువలును ♦ దద్దయు నెలమిన్. 80
తే. పలుతెఱంగులవాయిసం ♦ బులు సెలంగ, కీవితో నల్దడల దివ్వె ♦ టీ ల్వెలుంగఁ
గన్నియను బెండ్లికొమరునిఁ ♦ గడఁగఁ బెండ్లి, తిన్నెమీఁదికి మెల్లనఁ ♦ దెచ్చి నిలిపి.
తే. పుడమివేల్పులు దొలిపల్కు ♦ మనువు లెలమిఁ, జదువుకొంచును దీవనల్ ♦ చాలనొసఁగి
సేసఁబ్రాల్ చల్ల వలిపంపుఁ ♦ జీర యొకటి, చెలఁగి తెరవట్టి కాల్దొక్కఁ ♦ జేసి రపుడు.
ఆ. చాల వేడ్క లొదవ ♦ గేలుఁదమ్ముల నంటి, యైదువలు కడంక ♦ నంది యిడఁగ
నెన్నరానికూర్మిఁ ♦ గన్నియయఱుతను, గట్టుకొల్పు తాలి ♦ బొట్టుఁ గట్టె. 83
క. వెన్నునితలపైఁ గన్నియ, కన్నియతలమీఁదఁ జొట్టుఁ ♦ గైదువుజోదున్
సన్నపుముత్తెము లెలమిని, మిన్నక చేదోయి నించి ♦ మించిరి మిగులన్. 84
క. చీరచెఱంగులు ముడి యిడి, కూరిమిఁ జిటికెనలు వట్టి ♦ కొనఁగూరిచి తా
రారంజోతిని గడు నిం, పారఁగ మ్రొక్కించి రప్పు ♦ డాలిన్ మగనిన్. 85

కృష్ణాదులకుఁ గుంభకుఁడు కట్నంబు లొసంగుట.

సీ. అయ్యెడ గొల్లఱేఁ ♦ డల్లున కెలమితో, ముత్తెంపుఁ జొకట్లు ♦ మురువు లుంగ
రములు సేవడములు ♦ రతనంపుఁ బావలు, గొలుసులు పదకముల్ ♦ జిలుఁగుఁ జేల
లందల్లా లడపంబు ♦ లపరంజిగిండులు, జాలవల్లికలును ♦ జందువాలుఁ

బట్టెమంచంబును ♦ బఱపును బాలీసుఁ, జందుగుపెట్టెలు ♦ మందసములు
తే. గద్దెపీఁటలుఁ గపురంబుఁ ♦ గస్తురియును, బాఁడిమొదవులు మేలైన ♦ బఱ్ఱియలును
నూడిగీలును వరవుల్లు ♦ నాఁడె మైన, మంచిగంధంపుఁదునకలు ♦ మించ నొసఁగి. 86
తే. కూరిమిని వీరకానికి ♦ వీరకత్తి, యనను నొలువేల్పుగొంగయ ♦ న్నకును మఱియుఁ
జుట్టముల కెల్లదొడవులుఁ ♦ బుట్టములను, గట్నము లొసంగెఁ గట్టలు ♦ గాఁగ నపుడు.
తే. జన్నిగట్లను బట్లను ♦ నెన్నరాని, పైఁడికట్నంబు లొసఁగి క ♦ బ్బంపుఁబూరు
పరులను గాణలమఁ బెద్ద ♦ బాఁపలకును, లెక్కసేయక చీరలు ♦ రొక్క మిడియె. 88

నీలాకృష్ణుల నొక్కటి సేయుట.

వ. ఇత్తెఱంగున నెల్లవారలు నలరునట్లుగాఁ బెండ్లి యొనర్చి యంత నొక్కమంచిమూరుత
మున నాల్మగల నొక్కటి సేయఁ దలంచి ప్రోడ లగునైదునరాండ్రఁ బనిగొల్ప వారు
నయ్యెడ. 89
సీ. పగడంపుసకినల ♦ పట్టెమంచము దోమ, తెర విరవాదిక్రొ ♦ వ్విరులపాన్పు
నురమాలిబాలీసు ♦ నూతినిగవుసెన, జరబాజుచందువా ♦ సాన పీఁట
కపురంపుబరణి చి ♦ ల్కలదివ్వెకంబంబు, నిలువుటద్దంబు ప ♦ న్నీటిక్రోవి
జవ్వాదిపక్కణీ ♦ జాలవల్లిక పైఁడి, వీణె దువ్వెన వట్టి ♦ వేళ్లసురఁటి
తే. తమ్మపడిగము మంచిగం ♦ ధంపుఁగోర, పచ్చికస్తురిపెట్టె సం ♦ పంగినూనె
గిండులను గల్గి కన్నుల ♦ పండుగైన, పచ్చరాకట్టుగొనబుటు ♦ ప్పరిగలోన. 90
ఆ. పెండ్లికొడుకు నిలిపి ♦ బిఱబిఱం గన్నెకు, సొగసుదిద్ది చేడ్క ♦ లిగురులొత్తఁ
బడకయింటికడకుఁ ♦ బరుగునఁ దోడ్కొని, చనుచుఁ బల్కిరపుడు ♦ సకియలెల్ల. 91
తే. చెలియ! మును నీవు గోరిన ♦ చెలువుఁడిప్పు, డించువిల్కానిపనికెప్పు ♦ డెప్పుడంచుఁ
దివురుచున్నాఁడు పడకింటఁ ♦ దవిలి తమిని, బొద్దుజరుపకుమిఁక జాల ♦ ముద్దరాల!. 92
క. అగ్గలపువలపునన్ను మును, బెగ్గడిలుచు నుండి యిపుడు ♦ వెనిమిటికోడ
డగ్గఱఁ బోయినయప్పుడు, సిగ్గేటికి బోడమె నమ్మ ♦ చిత్తరుబొమ్మా!. 93
సీ. ముగుద! రమ్మని దాయ ♦ మగఁడు చీరినయప్డు, కదియకమార్మలం ♦ గెదవుసుమ్మ
వగకాఁడు మొరకొంగు ♦ దిగిచి సెజ్జకుఁ దార్ప, సడిగొట్టి వెనుకకుఁ ♦ జనెదుసుమ్మ
వెన్నుఁడు కపురంపు ♦ విడియం బొసంగిన, నొదిఁగి కైకొనక యుం ♦ డెదవు సుమ్మ
చెలువుండు పయ్యెదఁ ♦ దొలఁగింపఁ గమకింపఁ, గేలు మాటిడి పెనం ♦ గెదవుసుమ్మ
తే. సొగసుకాఁ డెదఁ గదియించి ♦ జుంటిమోవి, గంటి యొనరించి యిక్కువ ♦ లంటి తుంట
వింటిబలుదంటపనులు గా ♦ వించినపుడు, కడఁగి మెలఁగంగవలెఁ జుమ్ము ♦ కలువకంటి!.
క. డేగతెఱంగున బిఱబిఱ, సాగవలదె చెలియ వలపు ♦ సడిలేని దహా!
భోగాయోఁ గాఁపురం బిట్టి, జా గేటికిఁ బొదగదమ్మ ♦ చక్కెరబొమ్మా!. 95

సీ. తడవయ్యె బిఱబిఱ ♦ నడవరాదె యటన్నఁ, జెలిమీఁదఁ గన్నెఱ్ఱ ♦ చేసెదేమి ?
నెనరొప్పఁ జెంగట ♦ నిలిచి పీడినకొప్పు, దిద్దుకొన్నఁబోఁడిఁ ♦ దిట్టె దేమి ?
పడఁకతో వెలియాకు♦మడుపులెమ్మెను జేతి, కొసఁగెడితొయ్యాలిఁ ♦ గసరె దేమి ?
నగుచు గంధముదెచ్చి ♦ మగని కలందు మన్నను బండ్లు గొఱుకుచుఁ ♦గినిసెదేమి ?
తే. వాలుగంటిరో ! యిటువంటి♦వారెకారె, చొక్కి పెనిమిటికౌఁగిటఁ ♦ దక్కి పెనఁగి
పెక్కుదెఱఁగుల రాచిల్క ♦ జక్కిజోదు, పనులగడిదేటిపోిడలై ♦తనరువారు. 96

క. ఓకలువకంటి ! మును మముఁ, బైకొని బతిమాలి మగని♦పజ్జ కిపుడు దే
రాకుండెదు సిరి వచ్చిన, మోఁకా లడ్డం బిడియెదు ♦ మురువు దలిర్పన్. 97

ఆ. అనుచుఁ బలికి కలికి ♦ నర్మిలిఁ దోడ్కొని, పడకయింటి కరిగి ♦ పడతు లపుడు
ముగుదచేతి విడెము ♦ మగనికి మగనిచే, విడెము ముద్దుఁజెలికి ♦ నిడఁగఁ జేసి. 98

క. చెలువుగ నీ కిపు డబ్బె, న్నలువుగ నీతల్కుఁగుంద♦నపుబొమ్మ యిఁకం
దలఁపునఁగలిగినతెఱఁగునఁ, మెలఁగుఁడు వలపులు తలిర్ప♦మేలఁతయు నీవున్. 99

ఆ. గోల గాని మిగుల ♦ గాళకురాలు గా, దింతి నీకుఁ దక్కె♦నంత వేగి
రంపుఁబనులవలని♦రాయిడి వెట్టక, ముద్దుగుమ్మ నెమ్మి♦దిద్దుకొమ్మ. 10)

తే. చెప్పవలసినలాగునఁ ♦ జెప్పినార, మింతె కా కిపు డెన్న మీ ♦ కిరువురకును
గలుగుకూర్ములు గనుఁగొన్నఁ ♦దెలిపినట్లు, మెలఁగుదురె యంచు నగుచు న♦మ్మెలఁత లరుగ.

క. వెన్నుఁడు చిఱునవ్వునఁ దగఁ, గన్నియఁ జేపట్టి వలపు ♦ గ్రమ్మఁగ సొగసుం
గ్రొన్ననసెజ్జకుఁ దారిచి, వన్నియ దిద్దుచును మిగుల♦వలపు చలిర్పన్. 102

సీ. తెలిము త్తియపుసరుల్ ♦ దిద్దునెపంబున, గిబ్బచన్బొఁగడలఁ ♦ గేలఁ జెనకి
చెవులకమ్మలుచక్కఁ ♦ జేయుజాడల ముద్దు, చిప్పిల నిద్దంపుఁ♦జెక్కు లంటి
మొలనూలు సవరించు♦వలనుగఁ గప్పట్టి, వలుఁదపిఱుందుఁ బ్రొ♦క్కిలియు నిమిరి
కపురంపువిడె మెసం♦గఁగఁ బోవులాగున, మొనసి చక్కెరమోవి♦ముద్దులాడి
తే. పువ్వుబెత్తులు దుటిమెడి ♦ పాలు పెలర్పఁ, గప్పు మీఱినబలితంపుఁ♦గొప్పు ముట్టి
మెల్ల మెల్ల నెరయుక్కింత♦మెలఁగ డెంద, మించువిలుదాల్పుచెయ్వుల♦కియ్యకొల్పి. 108

చ. కులుకుచుఁ దద్దయు న్మదిని ♦ గూర్చి తలిర్పఁగ ముద్దు చిల్కుచుం
బలుక వదేమి ? యెమ్మెయిని ♦ బాగుగ గంద మలందవేమి ? కో
ర్కులు వెలయంగఁ గౌఁగిటను ♦ గూర్ప వదేమి ? చలంబొ నానయో
చిలుకలకొల్కి ! యి ట్లెరవు ♦ సేయఁగ నే నొకలాఁతివాఁడనే ? 104

ఆ. చిన్ననాఁటనుండి ♦ పెనఁగుచు నాపయిం, గన్నె నీకు వలపు ♦ గలదు కదవె

చేరి వేఁడుకొనినఁ ♦ జిక్కులుపెట్టెదు, తాళరాదె యింకఁ ♦ దలిరుఁబోఁడి !. 105

సీ. పరువంపుమారేటి♦పండు లెచ్చటఁ గన్న, జెలి ! నీదుకులుకుగు♦బ్బలె తలంచి
డంబారు నెమ్మిపిం♦చెంబు లెచ్చటఁ గన్న, ననఁబోఁడి ! నీదు వే♦నలియె తలఁచి
తిరమొందఁ దేనియ♦పెర లెచ్చటను గన్నఁ, దెఱవ ! నీతొగరు వా♦తెఱయె తలఁచి
బెదరి పాఱెడు లేటి♦కదుపు లెచ్చటఁ గన్నఁ, గలికి ! నీసోగనుఁగన్గవయె తలఁచి
తే. నిచ్చ నిచ్చలుఁ గానలోఁ ♦ జొచ్చి మిగుల, నెచ్చరికల మెలంగుచు♦నిచ్చలోనఁ
గలఁగుచుండెద నెనలేని♦వలపు మీఱ, నింతి! యిఁక జాగువలదు న♦న్నేలుకొనుము. 106

వ. అని నేర్పు దలిర్పం బలికి. 107

చ. జిలుఁగుఁబయంట నూడ్చి నునుఁ ♦ జెన్నుటొయారపుఁజన్నుదోయిపైఁ
గలప మలంది వాల్చెళుకుఁ ♦ గన్నులు మూసిన నవ్వుకొంచుఁ బొ
క్కిలి నలకేల నంటి గిలి♦గింతలు గొల్పుచు మోవి యానుచుం
గలికిఁ గరంగఁజేసి బిగి♦కాఁగిటఁ జేర్చెను వెన్నుఁ డత్తఱిన్. 108

తే. మఱియు వెఱ గొప్పుచెలువంపు♦దెఱఁగుపనులఁ, గరఁగఁ జేయుచునమ్ముద్దుఁ♦గలువకంటిఁ
గలసి యెన లేనినెమ్మదిఁ ♦జెలఁగు చుండి, గుడుసువాల్గాల్పు రేయెల్లఁ♦ గడపి యంత.

నందాదిసహితుఁడై కృష్ణుఁడు నీలతోఁ దనపల్లెచేరి సుఖించుట.

తే. అత్తమామలయానతి♦యంది తోడఁ, దల్లిదండ్రులు నన్నయుఁ ♦ దవిలి రాఁగఁ
గుందనపుటందలములోనఁ ♦ గొమ్మ నిలిపి, యుల్లమునఁబొంగుచును దన♦పల్లెకరిగె. 110

క. అరిగి తననగరిలోనికి, సరగునఁ జొత్తెంచి యపుడు ♦ సంగడికాండ్రం
బెరిమె గలపెద్దలను గని, యిరవుగ మన్నించి చాల♦ నెమ్మెదలిర్పన్. 111

ఆ. అంత నీలఁగూడి ♦ యిం తంత యనరాని, సంతసంబు మీఱ♦జగము లెల్లఁ
బ్రోచుకొనుచు నెపుడుఁ ♦ బులుఁగుడాల్వేలుపు, తలఁకుతేలి సిరులఁ ♦ దనరుచుండె.

వ. అని నిరాబారిసింగంబులకెల్లఁ గత యెఱింగించిన వారలు కొలందిలేని వేడుకలం దన
రుచుండిరి. 113

ఉ. రిక్కలు మంచు నద్దమును♦రేదొరయుం గపురంబుఁ బాలునుం
జక్కెర రాచపుల్పిలువ ♦ సామియుఁ జందముఁ దూఁడుమేపుడుం
బక్కిగముల్ జగా నలువ♦పట్టియు బొబ్బమెకంబు వేల్పురా
జక్కియు నీదు వోలినయ♦సంబునఁబొటిలు మేటినయ్యమా!. 114

క. పుత్తడిమలవిలుకాఁడా!, గిత్తహలునా నెక్కు హాయులఁ ♦ గేరెడు ఱేఁడా!.
మత్తిల్లునిత్తినూడా!, బత్తిమిగులఁ గలుగువారి♦పాలిటివాఁడా!. 115

తరళము. చిలువపేరులు ఱొమ్మునం దలఁ ♦ జిన్నిక్రొన్నెలపువ్వునన్
మోలను బెబ్బులితోలుఁ గేలను ♦ ముద్దు గుఱ్ఱుడిజింకయున్
నలువయౌదలపుఱ్ఱుపళ్లెము ♦ నల్లగుత్తుకయున్ న్నెయి
న్వలపును న్వెలిబూదిపూఁతయు ♦ వావిరిం గలవేలుపా!. 116

గద్యము. ఇది శ్రీమదుమారమణకరుణాకటాక్షనిరీక్షణసంలబ్ధసరసకవితాసామ్రాజ్య ధురంధర ఘనయశోబంధుర కౌండిన్యసగోత్రపవిత్ర కూచిమంచి గంగనామాత్య పుత్త్రి బుధజనవిధేయ తిమ్మయనామధేయ ప్రణీతం బైన నీలాసుందరీపరిణయం బను నచ్చతెనుఁగుఁగబ్బంబునందు సర్వంబును దృతీయాశ్వాసము.